అడ్డాకుల ఎంఈఓగా వీ. కురుమూర్తి



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

మండలానికి ఒక విద్యాధికారిగా ఉండేలా ప్రభుత్వం బుధవారం జారీ చేసిన ఉత్తర్వులో భాగంగా అడ్డాకుల ఎంఈవోగా వీ కురుమూర్తి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలానికి ఒకే విద్యాధికారి ఉండేలా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం వల్ల విద్య అభివృద్ధి మెరుగు పడుతుందన్నారు.. ప్రస్తుతం మండలం నోడల్ అధికారులను మండల విద్యాధి కారులుగా ప్రభుత్వం బాధ్యతలు అప్పగించడం ద్వారా ఇన్నాళ్లు ఒకే ఇంచార్జి ఎంఈఓకు ఎక్కువ మండలాల బాధ్యతలు అప్పగించడంతో పర్యవేక్షణ కొరవడిందని తెలిపారు. జిల్లాలో 16 మండలాలకు విద్యాధికారులను నియమి ంచడం ఒక శుభ పరిణామం అన్నారు.. ఈ విద్యా వ్యవస్థను పటిష్ఠ పర్చ డానికి, విద్యార్థులలో నాణ్యమైన విద్యను అందించడానికి, మధ్యాహ్న భోజనం సక్రమంగా అమలుచేయడానికి, విద్యార్థుల సంఖ్యను గణనీయంగా పెంచడానికి ప్రయత్నం చేస్తానని అన్నారు.

నవతెలంగాణ
నమ్మకమైన తెలుగు దినపత్రిక
మహబూబ్‌నగర్
గురువారం | సెప్టెంబర్ 26, 2024 | www.navatelangana.com

బాల్య వివాహాల నిషేధం, ఫోక్సో చట్టాలపై అవగాహన



నవతెలంగాణ - నవాబుపేట

బాల్య వివాహాల నిషేధ చట్టం, ఫోక్సో,1098 పోషణ్ అభియాన్ ప్రాముఖ్యతపై నవాబుపేట మండల కేంద్రంలోని ఎంపీడీఓ సమావేశ మందిరంలో పంచా యతీ కార్యదర్శులు అంగన్వాడీ కార్యక ర్తలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శులకు బాల్య వివాహాల నిరోధక అధికారులు జీఓ.13పై దిశా నిర్దేశం చేయడం, బాల్య వివాహాల నిరోధక అవ గాహన కార్యక్రమాలు, గ్రామ స్థాయి బాలల సంరక్షణ కమిటీ సమావేశాలు క్రమం తప్పకుండా నిర్వహి ంచి క్షేత్రస్థాయిలో దత్తతలను ప్రోత్సహించడం, 1098 చైల్డ్ హెల్ప్ లైన్ అవగాహన, సురక్షిత అసురక్షిత టచ్, పోక్సో కేసులు,బాల కార్మికుల నివారణపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్, ఏసీడీపీఓ, ఎంపీఓ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు, నీటిపారుదలశాఖ ఇంజినీర్, పంచాయతీ రాజ్ ఇంజినీర్, ప్రాజెక్టు ఆఫీసర్ తదితరులు పాల్గొన్నారు.

డ్యూటీ మీట్ 2024ను ప్రారంభించిన డీఐజీ



నవ తెలంగాణ - మహబూబ్‌నగర్

మహబూబ్‌నగర్ జిల్లా పోలీస్ డ్యూటీ మీట్ 2024 న్యూ జోగులాంబ జోన్ డీఐజీ ఎల్ ఎస్ చౌహన్ ప్రారంభించారు. బుధవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా వ్యాప్తంగా వివిధ విభాగాలకు చెందిన పోలీసు అధికారులు , సిబ్బంది తమ తమ ప్రత్యేక పోలీసు విధుల నైపుణ్యాలను ఆయన తిలకించారు. ఈ సందర్భంగా డీఐజీ మాట్లాడుతూ.సైంటిఫిక్ అయిడ్స్ టూ ఇన్వెస్టిగేషన్ ఈవెంట్ లో ఫోరెన్సిక్ సైన్స్, క్రైమ్ ఇన్వెస్టిగేషన్, క్రిమినల్ లా, వ్రాత పరీక్ష, ఓరల్ టెస్ట్, లిఫ్టింగ్ అండ్ ప్యాకింగ్ ఆఫ్ ఎక్స్ బిట్స్ ప్రాక్టికల్ టెస్ట్, ఫింగర్ ప్రింట్ సైన్స్ ప్రాక్టికల్ అండ్ ఓరల్ టెస్ట్, క్రైమ్ సీన్ ఫోటోగ్రఫీ ప్రాక్టికల్, పోలీస్ పోర్ట్రైట్ ప్రాక్టికల్ అండ్ రిటన్ టెస్ట్, అబ్రివ్రేషన్ టెస్ట్ ప్రాక్టికల్ అండ్ రిటన్ టెస్ట్‌పై పోలీసు ఉన్నతాధికారులకు వివరించారు. .యాంటి సబాటేజ్ చెక్ ఈవెంట్ లో వెహికల్ సెర్చ్, గ్రౌండ్ సర్చ్, రూమ్ సెర్చ్, యాక్సిస్ కంట్రోల్, కంప్యూటర్ అవేర్నెస్ కాంపిటీషన్ ఈవెంట్ లో కంప్యూటర్ అవేర్నెస్ ఆఫీస్ ఆటోమేషన్, ప్రోగ్రామింగ్ ఎబిలిటీ, . డాగ్ స్క్వాడ్ కాంపిటీషన్ ఈవెంట్‌లో ట్రాకింగ్, ఎక్స్ప్లోజివ్, నార్కోటిక్స్, సెర్చ్ , పోలీస్ ఫోటోగ్రఫీ కాంపిటీషన్, పోలీస్ వీడియోగ్రఫీ కాంపిటీషన్ ఈవెంట్స్ నిర్వహి ంచడం జరుగుతుందన్నారు. ఈ డ్యూటీ మీట్ ఉద్దేశం పోలీసు అధి కా రుల, సిబ్బంది నైపుణ్యాలను మెరుగుపరచడం, వాటి వినియోగాన్ని ప్రోత్స హించడం అని, ఇందులో గెలుపొందిన వారిని రేంజ్ మీట్‌కి పంపడం, తదుపరి స్టేట్ మీట్‌కి ఆ తరువాత నేషనల్ మీట్‌కి పంపడం జరుగుతుందని అన్నారు. అక్కడ గెలుపొందిన వారికి నగదు బహుమతి ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డీ జానకి అదనపు ఎస్పీ రాములు, అదనపు ఎస్పీ సురేష్ కుమార్, వర్టికల్ సుదర్శన్, ఫింగర్ ప్రింట్స్ ఇన్స్పెక్టర్ రాజేందర్ పాల్గొన్నారు.

డీలర్ పై చర్యలు తీసుకోవాలని..
తహసీల్దార్‌కు వినతి



నవ తెలంగాణ - మిడ్జిల్

మండలంలోని వెల్గొమ్ముల గ్రామంలో ప్రజలకు అందుబాటులో లేకుండా డీలర్ సొంత ఇంట్లో డీలర్ షాపు నడపడంతో వృద్ధులు, వికలాంగులు , పేద ప్రజలకు రేషన్ బియ్యం సమయానికి ఇవ్వకుండా రోజు ఇంటి చుట్టూ తిరుగుతున్న పట్టించుకోవడంలేదని గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ బాల్ రెడ్డి, బాబా, గ్రామస్తులు బుధవారం తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రాజుకు వినతిపత్రాన్ని అందజేశారు. డీలర్ అరుణ భర్త రామ్ రెడ్డి ప్రజలకు అందుబాటులో లేకుండా రేషన్ సరుకులు ఇవ్వడం లేదని పేర్కొన్నారు. సొంత ఇంటిలో కాకుండా గ్రామంలో అందరికీ అందుబాటులో ఉండే ఇంట్లో ఇవ్వాలని తహసీల్దార్‌ను కోరారు. డీలర్ సొంత ఇంటిలో కాకు ండా గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

ఉపాధ్యాయులకు సన్మానం



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

నందిపేటపాఠశాల ఉపాధ్యాయులకు బుధవారం వీడ్కోలు కార్యక్రమం నిర్వహించినట్లు ప్రధానోపాధ్యాయులు నరసింహ తెలిపారు. మూసాపేట మండలం నందిపేట పాఠశాలలోపనిచేసిన ముగ్గురు ఉపాధ్యాయులు బదిలీపై వెళ్లిన సందర్భంగా జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు ఉద్యోగులకు బదిలీలు సహజమని ఎక్కడికి వెళ్లినా తమ సర్వీస్ ను సేవలను ప్రజల మదిలో ఉండేటట్లు పనిచేయాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు ఉత్తమమైన సేవలు అందించి విద్యార్థులను తీర్చిదిద్దాలని, జాతి భవిష్యత్తు తరగతి గదిలోనే రూపు దిద్దుకుంటుందన్న నానుడిని నిజం చేయాలని తెలిపారు. బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు రవినాయక్, ఉమర్‌ఖాన్, యాదయ్య లను పాఠశాల హెచ్‌ఎం ఉపాధ్యాయ బృందం, గ్రామస్తులు ఘనంగా సన్మానించారు . ఈ కార్యక్ర మంలో ఉపాధ్యాయులు నరసింహ సంధ్య అంగన్వాడీ టీచర్లు వెంకటమ్మ , గ్రామస్తులు,నాగేశ్వర్‌రెడ్డి,నరసింహరెడ్డి ,వెంకట్రములు, విద్యార్థులు పాల్గొన్నారు.

మండల విద్యాధికారిగా నాగ్యనాయక్

నవతెలంగాణ - నవాబుపేట

నవాబుపేట మండల విద్యాధికారిగా నాగ్యనాయక్ భాద్యతలు చేపట్టిన సందర్భంగా ఎంపీడీఓ జయరాం నాయక్ , ఎంపీఓ బద్రునాయక్ , కారుకొండ ప్రధానోపాధ్యాయులు దశరథ్ నాయక్‌లు శాలువాతో సన్మానించి అభినందించారు. నవాబ్ పేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నాగ్యనాయక్ గెజిటెడ్ ప్రధాన ఉపాధ్యాయుడుగా భాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల విద్యాశాఖ అధికారిగా నియమించడంపై అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం కోసం కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీఆర్పీ జనార్ధన్ తదితరులు ఉన్నారు.



రూ.45కోట్లు నిర్వాసితుల ఖాతాలోకి..

- ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి



నవతెలంగాణ - జడ్చర్ల

ఉదండాపూర్ నిర్వాసితులకు ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ కింద ఇవ్వాల్సిన నిధుల్లో రూ.45 కోట్లను ప్రభుత్వం మంగళవారం రాత్రి నిర్వాసితుల అక్కౌంట్లలోకి జమ చేసిన విషయాన్ని ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి గుర్తు చేశారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు సందర్శనకు బుధవారం ఇద్దరు మంత్రులు విచ్చేసిన నేపథ్యంలో ఉదండాపూర్ రిజర్వాయర్ వద్ద ఎమ్మెల్యే మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. అయితే ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీని నిర్వాసితులు కోరుతున్న విధంగా రూ.25 లక్షలకు పెంచకుండా రూ.16.30 లక్షల రుపాయలనే వారి ఖాతాల్లోకి జమ చేశారని బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న విమర్శలను పాత్రికేయులు ప్రస్తావించగా, ఆ 16 లక్షల ప్యాకేజీని కూడా గత రెండేళ్లుగా బీఆర్ఎస్ నాయకులకు చేతకాకపోయిందని విమర్శించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం తన పదేళ్ల ప్రభుత్వకాలంలో రూ.7 లక్షల కోట్ల అప్పులు చేసిపెట్టి వెళ్లిన నేపథ్యంలో ఉదం డాపూర్ రిజర్వాయర్ పనులను రెండేళ్ల తర్వాత చేయాలని ప్రభుత్వం భావించినా తాను పట్టుబట్టి పనులు వెంటనే చేపట్టాలని కోరానని, ఈ కారణంగానే ప్రభుత్వం పనులను ప్రారంభిస్తూ తొలివిడతగా రూ.45 కోట్లు విడుదల చేసిందని చెప్పారు. ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కింద ఇంకా రూ.800 కోట్ల వరకూ ప్రభుత్వం నుంచి రావాల్సి ఉందని చెప్పారు. ప్రభుత్వం ఇచ్చిన ప్యాకేజీ పట్ల నిర్వాసితులు ఆనందంగానే ఉన్నారని అయితే రిజర్వాయర్ ప్రాంతంలో ఫిల్టర్ ఇసుకను తయారు చేసి అమ్ముకొనే వారు, కాంట్రాక్టర్ ను బెదిరించి కమీషన్లు వసూలు చేసుకొనేవారు మాత్రమే ప్రజలను రెచ్చకొట్టి ప్రాజెక్టు నిర్మాణాన్ని అడ్డుకోవాలని ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఫిల్టర్ ఇసుకను ఎవరూ అమ్ముకోకుండా గట్టి చర్యలు తీసుకోవాలని అక్కడే ఉన్న పోలీసు అధికారులను ఆయన ఆదేశించారు. రిజర్వాయర్ ప్రాంతంలో ఫిల్టర్ ఇసుక, గ్రావెల్ అమ్మకాలను అడ్డుకో వడానికి, కాంట్రాక్టర్లను బెదిరించి డబ్బు వసూలు చేసే వారిని నిరంతరం కనిపెట్టడానికి సీసీ కెమెరాలను ఏర్పాటు చేయిస్తామని ప్రకటించారు. ఉదండాపూర్ రిజర్వాయర్ పనులను ప్రారంభిస్తామని ఎట్టి పరిస్థితుల్లోనూ రాబోయే ఐదేళ్ల కాలంలో ప్రాజెక్టు పనులను పూర్తి చేస్తామని పేర్కొ న్నారు. కాగా బీఆర్ఎస్ నాయకులు చేసిన అక్రమాల కారణంగా ఉదండాపూర్ నాశనమైయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ గ్రామంలో నివాసం లేని 300 మంది పేర్లను నిర్వాసితుల జాబితాలో చేర్పించారని, వారికి నిర్వాసిత కుటుంబాలుగా ప్రభుత్వం ఇచ్చే రూ.16 లక్షల పరిహార మొత్తం లేదా వారికి ఇచ్చే ప్లాట్ లలో ఏదో ఒకటి తమకు ఇవ్వాలని ఆ బోగస్ కుటుంబాలతో బీఆర్ఎస్ నాయకులు ఒప్పందం కుదుర్చుకున్నారని అనిరుధ్ రెడ్డి ఆరోపించారు. అలాగే ప్రభుత్వానికి చెందిన భూములు కూడా తమవిగా రికార్డుల్లో మార్పించి ఆ భూములకు చెందిన పరిహార మొత్తాలను అక్రమంగా తీసుకున్నారని చెప్పారు. భూమి ఒకరిదైతే పరిహారం ఆ భూమికి సంబంధం లేని ఇతర వ్యక్తుల ఖాతాల్లోకి మళ్లించి ఆ డబ్బును కూడా బీఆర్ఎస్ నేతలే స్వాహా చేశారని ధ్వజమెత్తారు. 300 బోగస్ కుటుం బాలను ఉదండాపూర్ జాబితాలోకి చేర్చి పరిహారం తీసుకో వాలని ప్రయత్నిస్తున్న వారిని, ప్రభుత్వ భూములు తమవేనంటూ అక్రమంగా పరిహారం పొందిన వారినీ వదిలే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ఉదండాపూర్ నిర్వాసి తుల పేరుతో జరిగిన అక్రమాలపై సమగ్ర దర్యాప్తు చేయా లని తాను అసెంబ్లీలో కూడా డిమాండ్ చేసిన విషయాన్ని గుర్తు చేశారు. తాను కమీషన్లు తినే ఎమ్మెల్యేను కానని, అక్రమాలను తాను సహించబోనని పేర్కొన్నారు. ఎవరెన్ని ఆటంకాలు కల్పించినా ప్రాజెక్టు పనులు ప్రారంభించి ఐదేళ్లలోపుగా పూర్తి చేస్తామని ప్రకటించారు.

పనిచేసే వృత్తికి వన్నె తేవాలి : ఎమ్మెల్యే



నవ తెలంగాణ - మహబూబ్‌నగర్

ప్రజా సేవే పరమావధిగా పనిచేసే వృత్తికి వన్నె తేవాలని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు.బుధవారం మహబూబ్ నగర్ ప్రభుత్వ మెడికల్ కాలేజీలో జరిగిన మెడికల్ కళాశాల వార్షికోత్సవంలో పాల్గొన్నారు. కళాశాల లో జరిగిన క్రీడల్లో గెలుపొందిన క్రీడాకారులకు ఆయన బహుమతులు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎందరో కృషి, పట్టుదల చేత, ఎంతో మంది నిత్యం ట్యాక్స్‌లు చెల్లించడం చేత మీరు ప్రస్తుతం ప్రభుత్వ మెడికల్ కాలేజ్‌లో విద్యను అభ్యసిస్తున్నారని, ఆ విద్యకు పరిపూర్ణమైన న్యాయం జరగాలంటే గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలకు వైద్య సేవలు అందించాలని అన్నారు. అందులో ఉండే ఆనందం కార్పొరేట్ ఆసుపత్రులలో ఉండదని చెప్పారు.గతంలో నేను ఎమ్మెల్యేగా ఉన్న పుడు ప్రభుత్వ స్థలం కాపాడడం చేత అహ్లాద కర మైన వాతావరణంలో మెడికల్ కాలేజీ నిర్మాణం చేసుకున్నామని స్పష్టం చేశారు. కళాశా లలో ఉన్న పలు సమస్యలను పరిష్కరించేందుకు ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఎప్పటికప్పుడు వివరించి అన్ని రకాలుగా మెడికల్ కాలేజీ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఇప్పటికి కూడా మెడికల్ కాలేజీలో కావాల్సిన పూర్తి స్థాయిలో ఇన్ఫ్రా స్ట్రక్చర్ లేదని, రానున్న నాలుగున్నర సంవత్సరాల కాలంలో పూర్తి స్థాయిలో ఇన్ఫ్రాస్ట్రక్చర్ అందు బాటు లోకి తెచ్చేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చా రు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రమాదేవి, డాక్టర్ కిరణ్ మై, డాక్టర్ సంపత్ కుమార్, డాక్టర్ రమేష్, డాక్టర్ శోభారాణి తదితరులు పాల్గొన్నారు.



ప్రజలు అప్రమత్తంగా ఉండాలి..

రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు వల లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని స్థానిక ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి ప్రజలకు సూచించారు. బుధవారం అలుగు పారుతున్న కొత్తచెరువు లోతట్టు ప్రాంతం ఆయన అధికారులతో కలిసి పరిశీలించారు. అంతకు ముందు మడుగు నగర్ కాలనీ లో కొత్త చెరువు నుంచి వచ్చే నీటిని ఇబ్బందులు పడుతున్న ఏరియాను కల తిరుగుతూ అక్కడి ప్రజలతో మాట్లాడారు. ఇండ్లల్లో ఉన్న చిన్న పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలి చెప్పారు. కొత్త చెరువు అలుగు పారడం వల్ల ఎక్కువ నీరు లోతట్టు ప్రాంతాలకు వస్తుందని కాబట్టి జాగ్రత్తగా ఉండాలని సూచించారు. బ్రిడ్జీని ఏర్పాటు చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. అనంతరం కొత్త చెరువుకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యేతో పాటు కౌన్సిలర్ మోయిన్ అలి, మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి, ఏఈ బస్వరాజు, డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పెద్ద విజయ్ కుమార్, మహబూబ్‌నగర్ మండల అధ్యక్షులు మల్లు నర్సింహ్మారెడ్డి, ఏర్పుల నాగరాజు ఉన్నారు.

మున్సిపల్ సిబ్బందిని పర్మినెంట్ చేయాలి

- సీఐటీయూ రాష్ట్రకార్యదర్శి పాలడుగు భాస్కర్



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

రాష్ట్రవ్యాప్తంగా అన్ని మున్సిపాలిటీలో పని చేస్తున్న సిబ్బందిని రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు.. పర్మినెంట్ చేయాలని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి పాలడుగు భాస్కర్ డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు.. బుధవారం కలెక్టర్ ఆఫీస్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు.. మున్సిపలిటీలో పని చేస్తున్న సిబ్బందిని తక్షణమే పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు . వివిధ విభాగాల్లో పని చేస్తున్న ఔట్సోర్సింగ్ సిబ్బందిని బేసరత్తుగా పర్మినెంట్ చేయాలన్నారు. ప్రతి నెల సిబ్బంది మొ త్తానికి రూ.26 వేల కనీస వేతనం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. అన్ని మున్సిపాలిటీలో కనీసం 8 గంటల పని విధానాన్ని అమలు చేయాలని, వారు చదువును గుర్తించి నైపుణ్యత ఆధారంగా జవాన్లను వివిధ విభాగాలలో ఉద్యోగాలు కల్పించాలని కోరారు . తమ డిమాండ్లను ప్రభుత్వం అంగీకరించకపోతే అక్టోబర్ 8న చలో హైదరాబాదులోని సీడీఎం ఆఫీస్ ముట్టడిస్తామని హెచ్చరించారు. అనంతరం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్‌కు వినతి పత్రం అందిం చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర నాయకులు కే గోపాల్ ,జిల్లా కార్యదర్శి నల్లవెల్లి కురు మూర్తి , రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎర్రనర్సింహులు , కురుమూర్తి, చంద్రకాంత్, జిల్లా అధ్యక్షుడు వెంకటేష్ , టౌన్ అధ్యక్షులు బాలరాజు , చంద్రశేఖర్, యాదయ్య, యాదమ్మ సంపన్ను జడ్చర్ల టౌన్ అధ్యక్షుడు కృష్ణ , కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

మండల విద్యాధికారిగా సుధాకర్

నవ తెలంగాణ - మిడ్జిల్

మండల విద్యాధికారిగా యవారి పల్లి జీహెచ్‌ఎం సుధాకర్ బుధవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. గత రెండు సంవత్సరాల నుంచి ఇన్చార్జి బాధ్య తలు మంజులదేవి నిర్వహించారు. నూతన మండల విద్యాధికారిగా బాధ్య తలు చేపట్టిన సుధాకర్‌ను మండలంలోని టీఎస్ యూటీఎఫ్, పీఆర్ టీయూ, ఎస్, టీటీయూ, ఎస్, కె , పీ ఆర్ టి యు, టీజీయూఎస్, టీఎస్ పీటీఏ, బీసీ టీఏ ఉపాధ్యాయ సంఘం అధ్యక్ష,కార్యదర్శులు ఘనంగా సన్మానించారు.





చెన్నారంలో వైద్య శిబిరం

నవ తెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

వర్షకాలం సీజనల్ వ్యాధులు గ్రామాలలో వ్యాపిస్తున్నాయని, ప్రజలందరూ బాగుండాలని రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం చెన్నరం గ్రామంలో బుధవారం ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధినేత మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పీటీసీ ఉప్పల వెంకటేష్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేశారు. డాక్టర్‌లు అఖిల్ ,అనిల్ , కామినేని హాస్పిటల్ ఆధ్వర్యంలో 171మందికి డెంగ్యూ ,మలేరియా , టైఫాయిడ్ , బీపీ, షుగర్ , జలుబు, దగ్గు వైరల్ ఫీవర్ వంటి వ్యాధుల బారిన పడ్డ వారికి మందులు అందజేసి తగిన జాగ్ర త్తలు తీసుకోవాలని వైద్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ స్వప్న భాస్కర్ రెడ్డి, రమేష్ నాయక్, మాల్య నాయక్, నరసింహ, ఆనంద్, రాములు, రాజు నాయక్, శంకర్ నాయక్, బుచ్చిరెడ్డి, చిన్న ఈదపురెడ్డి, చందు నాయక్, శ్రీశైలం, మల్లేష్, నరేష్ నాయక్, ఏం మల్లయ్య, ఎస్ మల్లయ్య, గ్రామ కార్యదర్శి రాజు నాయక్, జీ మహేష్, వై మల్లయ్య, జీ నరసింహ, కృష్ణమ చారి, సత్యనరి,అర్షత్, లింగారెడ్డి, ఆశావర్కర్లు,పెద్దలు, నాయకులు పాల్గొన్నారు.

బీజేపీది మానవతావాదం

- రాష్ట్ర కోశాధికారి బండారి శాంతికుమార్



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

భారతీయ జనసంఘ్‌కు సిద్ధాంతాలు లేవన్నవారి నోర్లు మూయించడానికి ఏకాత్మతా మానవతావాదం అనే సిద్ధాంతంతో మొదలైందని భారతీయ జనతా పార్టీ - రాష్ట్ర కోశాధికారి బండరీ శాంతికుమార్ అన్నారు. బుధవారం పండిత్ దీన్ దయల్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా వార్డ్ నెంబర్ 28 కురుహినిశెట్టి కాలనీలో ఏర్పాటు చేసిన మెగా సభ్యత కార్యక్రమంలో పాల్గొన్నారు. స్వాతంత్ర్యానంతర పాశ్చాత్యీకరణ నుంచి బయటపడటానికి భారతదేశానికి ఇది అత్యవసరం అని దీన్‌దయాల్ అభిప్రాయపడ్డారని, భారతీయ రాజకీయాలు మన ప్రాచీన సంస్కృతి సంప్రదాయాలలో పాతుకుపోలేదని అభిప్రాయపడ్డారు. దీన దయాళ్ ఉపాధ్యాయ ప్రకారం, భారతీయ ఆలోచన పెరుగుదలకు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం విషయానికి వస్తే, దానిని స్వీకరించాలని కోరుకున్నారని, కానీ అది భారతీయ అవసరాలకు తగినట్లుగా ఉండాలని చెప్పేవాడు అని రాష్ట్ర కోశాధికారి బండరీ శాంతికుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్రనాయకులు కొండయ్య, కుర్వ రాములు, తమిళనాడు త్రిస్సూర్ అధ్యక్షుడు సెంథిల్, బురుజు రాజేందర్ రెడ్డి, వీరబ్రహ్మా చారి, అంజయ్య, చెన్న వీరయ్య, నారాయణ, ప్రవీణ్, సురేష్, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.


యాక్సిడెంట్లో కాంగ్రెస్ నాయకుడు మృతి



నవతెలంగాణ - రాజాపూర్

రాజాపూర్ మండలంలోని ముదిరెడ్డిపల్లి సమీపంలోని జాతీయ రహదారి 44పై ద్విచక్ర వాహనంతో రాజాపూర్ నుంచి జడ్చర్ల వైపు వెళ్తుండగా మార్గ మధ్యంలో యాక్సిడెంట్‌కి గురై అక్కడికక్కడే ప్రాణాలు వదిలాడు. ఘటన స్థలా నికి చేరుకున్న స్థానిక పోలీసులు జడ్చర్ల ఆస్పత్రికి తరలించారు. రాజాపూర్ మండలంలోని చక్కంపేట గ్రామనివాసిబత్తుల వెంకటేష్ గౌడ్ అని గుర్తించారు.

ప్రైమరీ స్కూల్ కాంప్లెక్స్ సమావేశం



నవతెలంగాణ - ధరూర్

మండలం కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం ప్రైమరీ స్కూల్ కాంప్లెక్స్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ప్రతాపరెడ్డి అధ్యక్షత వహించగా ధరూర్ మండలం ఎంఈఓ రవీంద్రబాబు పాల్గొ న్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను ఉద్దేశించి కాంప్లెక్స్ ప్రధాన ఉపా ధ్యాయులు మాట్లాడుతూ సమావేశాలకు సమయపాలన పాటిం చాలని, ఇక్కడ నేర్చుకున్న అంశాలను పాఠశాలలో కూడా పిల్లలకు అల వాటు చేయా న్నారు. సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలని, ప్రతి నెల మధ్యా హ్నం బిల్స్ సకాలంలో అందజేయాలని,ఇంకా ఎవరైనా అమ్మ ఆదర్శ పాఠశా లల బ్యాంక్ అకౌంట్లు ఓపెన్ చేయలేదో వారు కూడా తొందరగా ఓపెన్ చేయాలని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
వనపర్తి
గురువారం | సెప్టెంబర్ 26, 2024 | www.navatelangana.com

బస్సులు నిలపాలంటూ గ్రామస్తుల రాస్తారోకో



నవతెలంగాణ-ఆత్మకూరు

ఆత్మకూరు మండల పరిధిలోని పిన్నించర్ల గ్రామ గేటు వద్ద బస్సులు నిలపాలంటూ బుధవారం గ్రామస్తులు ప్రధానరహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ యువకులు హరీష్, భోపాల్ మాట్లాడుతూ గ్రామం నుంచి విద్యార్థులు, గ్రామస్తులకు ఆత్మకూర్ తదితర ప్రాంతాలకు వెళ్తారని పిన్నించర్ల గేటు వద్ద బస్సులు ఆపాలని వివిధ ఆర్టీసీ డిపో మేనేజర్లకు విన్నవించగా రిక్వెస్ట్ బస్టాప్ బోర్డు పెట్టాలని సూచించారని వారి సూచనల మేరకు బోర్డు ఏర్పాటు చేసినా కొన్ని బస్సులు ఆపడం లేదన్నారు. దీంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నా రు. రాస్తారోకో విషయం తెలుసుకున్న సీఐ శివకుమార్ అక్కడికి చేరుకొని ఆర్టీసీ ఉన్నతాధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి వారి నుంచి హామీ తీసుకొని రాస్తారోకో విరమింపజేశారు. ఈ కార్యక్రమంలో పిన్నెంచర్ల గ్రామస్తులు పాల్గొన్నారు.

మార్కెట్ కమిటీ డైరెక్టర్‌కు సన్మానం

నవతెలంగాణ -పెబ్బేరు



పెబ్బేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన రామన్‌గౌడ్‌ను బుధవారం మండల గౌడ సంఘం మాజీ అధ్యక్షుడు పబ్బ శేఖర్ గౌడ్, ఉద్యమకారుడు వెంకటన్నగౌడ్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పనిచేసిన రామన్‌గౌడ్‌కు పెబ్బేరు మండల రైతులకు సేవచేయడానికి మంచి అవకాశం దక్కిందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు ఎదిగి మరిన్ని పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాములు తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ ప్రాజెక్టులు పూర్తిచేసి
సాగు నీరందిస్తాం



శంకర సముద్రం వద్ద మాట్లాడుతున్న మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

నవతెలంగాణ-వనపర్తి

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని పాలమూరు రంగారెడ్డి, రాజీవ్‌గాంధీ భీమా, మహాత్మాగాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల, జవహర్ నెట్టంపాడు, కోయిల్‌సాగర్, గట్టు సాగు నీటి ప్రాజెక్టుల పురోగతిలో ఉన్న పనులు, పెండింగ్ పనులను నూటికి నూరు శాతం పూర్తి చేసి ఉమ్మడి జిల్లాకు సాగు నీరు అందిస్తామని రాష్ట్ర నీటిపారుదల, ఆహారపౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి హామీ ఇచ్చారు. బుధవారం రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డితో కలిసి ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను సందర్శించారు. అందులో భాగంగా వనపర్తి జిల్లా కొత్తకోట మండలంలోని కానయపల్లి గ్రామంలో శంకర సముద్రం రిజర్వాయర్‌ను పరిశీలించారు. వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్‌రెడ్డి, వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి కొత్తకోట హెలిప్యాడ్ వద్ద మంత్రులకు స్వాగతంపలికి శంకర సముద్రం రిజర్వాయర్‌ను చూపించారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు రిజర్వాయర్ గురించి వివరిస్తూ శంకరసముద్రం రిజర్వా యర్ ద్వారా లక్ష ఎకరాలకు సాగు నీరు అందించవచ్చని, కానీ చిన్న చిన్న సమస్యల వల్ల పూర్తి స్థాయిలో సాగు నీరు అందించలేక పోతున్నామని ఉత్తమ్ కుమార్ దృష్టికి తెచ్చారు. ఇంటెక్ వెల్‌లో బండను తొలగించి వెడల్పు చేస్తే ఎక్కువ నీటిని లిఫ్ట్ చేయవ చ్చని తెలిపారు. ప్రణా ళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నా రెడ్డి మాట్లాడుతూ శంకర సముద్రం రిజర్వాయర్‌లో కానా యపల్లి పునరావాస కేంద్రం సమస్య ప్రధానంగా ఉందని, గ్రామస్తులు గొప్ప మనస్సుతో భూమి ఇచ్చి రిజర్వాయర్ నిర్మాణానికి సహ కరించారని తెలిపారు. 300 కుటుంబాలకు అన్ని వసతులతో పునరా వాసం కల్పించాల్సి ఉందని మంత్రి దృష్టికి తీసుకు వచ్చారు. ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి మా ట్లాడుతూ పునరావాస కేంద్రానికి రూ.75 కోట్ల నిధులు అవసరం ఉన్నాయని అదేవిధంగా ఆనకట్టకు మరో రూ.10 కోట్లు కేటాయిస్తే శంకర సముద్రం రిజర్వా యర్ పనులు పూర్తి చేసి సాగునీరు ఇవ్వవచ్చని మంత్రికి వివరించారు.



మంత్రి జూపల్లి, ఎమ్మెల్యేలతో కలిసి రిజర్వాయర్‌ను పరిశీలిస్తున్న మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

అనంతరం మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ఉమ్మడి పాలమూరు జిల్లాలో పురోగతి, పెండింగ్‌లో ఉన్న అన్ని సాగునీటి ప్రాజెక్టులను నూటికి నూరు శాతం పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. రాజీవ్ భీమా సాగునీటి ఎత్తిపోతల పథకంలోని శంకర సముద్రం పునరావాస సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. కలెక్టర్ ఇరిగేషన్ శాఖ అధికారులతో చర్చించి పునరావాస కేంద్ర ఏర్పాటుకు, సాగునీటి కాలువల నిర్మాణానికి ఎన్ని నిధులు ఖర్చు చేస్తే అదనంగా ఎంత ఆయకట్టుకు సాగునీరు అందించ గలమనేది నివేదికలను సిద్ధం చేసి వారంరోజుల్లో ఇవ్వాలని కలక్టర్‌ను ఆదేశించారు. నివేదికలు అందిన వెంటనే నిధులు మంజూరు చేసి సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాగర్‌కర్నూలు పార్లమెంట్ సభ్యులు మల్లురవి, రాష్ట్ర ఆర్థిక శాఖ కార్యదర్శి రామకృష్ణరావు, సాగునీటి పారుదల శాఖ ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్, ఈఎన్‌సీ (జనరల్) అనీల్‌కుమార్, ఎస్ఈ శ్రీనివాస్‌రెడ్డి, ఈఈ కేశవ్‌రావు, మధుసూదన్ రెడ్డి, డీఈ ఎల్లస్వామి, ఏఈ అఖిల్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

పాలమూరును ఎండబెట్టారు..
కాళేశ్వరాన్ని పండబెట్టారు

- మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

నవతెలంగాణ-వనపర్తి



పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టులను ఎండ బెట్టి... కాలేశ్వరం ప్రాజెక్టు పండబెట్టారని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలో మంత్రుల ప్రాజెక్టుల సందర్శనపై బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. పాలమూరు కరువుకు కేరాఫ్ అడ్రస్ కాంగ్రెస్ పార్టీ అని, పాడిపంటల పాలమూరును పడావుపెట్టి 14 లక్షల మంది ప్రజలను వలసల పాలు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీది కాదా అని ప్రశ్నించారు. ఉమ్మడి రాష్ట్రంలో పాలమూరు ప్రాజెక్టులను పెండింగ్‌లో పెట్టి ఆంధ్రా, రాయలసీమ ప్రాజెక్టులను శరవేగంగా పూర్తి చేసింది కాంగ్రెస్ కాదా ? అని నిలదీశారు. కల్వకుర్తి ఎత్తిపోతల కింద కనీసం 4 టీఎంసీల రిజర్వాయర్లను కూడా నిర్మించకుండా ఆంధ్రాలో మాత్రం 400 టీఎంసీల సామర్థ్యం గల రిజర్వాయర్లను నిర్మించింది నిజం కాదా ? అని ప్రశ్నించారు. ముందుచూపుతో పాలమూరులో పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయించింది కేసీఆర్ అని తెలిపారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం అన్న ఊహ అయినా కాంగ్రెస్ నేతల మదిలో ఉందా ? అని పేర్కొన్నారు. కేసీఆర్ తలపెట్టిన పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పనులను వందల కేసులు వేయించి అడ్డుకున్న పాపం కాంగ్రెస్ పార్టీదన్నారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల 57 టీఎంసీల సామర్థ్యం కలిగిన రిజర్వాయర్లు నిర్మించి పెట్టినా 10 నెలలుగా పనులను నిలిపివేసి, టెండర్లు రద్దు చేసిన పాపం కాంగ్రెస్ ప్రభుత్వాని దేనని పేర్కొన్నారు. ఇప్పుడు కృష్ణానది నుండి ప్రతి రోజూ 10 లక్షల క్యూసెక్కుల నీళ్ల సముద్రం పాలవుతున్నా రిజర్వాయర్లు నింపుకోలేకపోవడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కారణం అని విమర్శించారు. ప్రభుత్వ పర్యవేక్షణ లేక వట్టెం పంప్ హౌస్ మునిగి నెల కావస్తున్నా కనీసం నీళ్లు తోడడం లేదని, ఇది ప్రభుత్వ నిర్లక్ష్యం కాదా అని ప్రశ్నించారు. పది నెలల నుండి పాలమూరుకు చెందిన సీఎం గానీ, నీటిపారుదల శాఖ మంత్రి గానీ పాలమూరు వైపు కన్నెత్తి చూడలేదన్నారు. ఉద్దండాపూర్ నుండి గ్రావిటీ ద్వారా కొడంగల్, నారాయణపేటకు సాగునీరు తరలించే అవకాశం ఉన్నా కేవలం సీఎం రేవంత్ భేషజాలకు పోయి కొత్త ఎత్తిపోతల పథకం మొదలుపెట్టారన్నారు. 6 టీఎంసీల సామర్థ్యం ఉన్న జూరాల మీద అదనపు భారం మోపుతున్నారన్నారు. మంత్రుల పర్యటనతో పాలమూరుకు ఒరిగేది శూన్యమని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రశ్నలకు భయపడి హడావిడిగా పర్యటన పెట్టుకున్నారన్నారు. కానీ ఇక్కడ రైతులకు మేలు చేయాలన్న ఒక ప్రణాళిక గానీ, చిత్తశుద్ధి గానీ లేదన్నారు. వట్టెం పంప్ హౌస్ నుండి నీటిని యుద్ధప్రాతిపదికన తొలగించాలన్నారు. ట్రయల్ రన్ పూర్తయిన పంపుల ద్వారా నార్లాపూర్, ఏదుల రిజర్వాయర్లను నీటితో నింపాలని కోరారు. విద్యుత్ కనెక్షన్లకు సంబంధించిన క్లియరెన్స్ లు, చెల్లింపులు వెంటనే పూర్తి చేయాలని పేర్కొన్నారు.

ఊక చెట్టు వాగుపై రాకపోకలు బంద్



రోడ్డుపై ప్రవహిస్తున్న వరద నీరు

నవతెలంగాణ- మదనాపురం

పెద్ద వాగు నుండి వస్తున్న వరద ఉధృతి వల్ల మదనాపురం మండలంలోని సరళసాగర్ ప్రాజెక్ట్ సైఫన్లు బుధవారం నాలుగు తెరుచుకున్నాయి. దీంతో దిగువకు వెళ్తున్న నీరు రామన్‌పాడ్ జలాశయంలోకి చేరుతున్నట్లు జేఈ రనీల్ రెడ్డి తెలిపారు. దీంతో ఊకచెట్టు వాగు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో మదనాపురం మీదుగా ఆత్మకూర్, వనపర్తి వైపు వెళ్లే వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో వాహనదారులు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

టీచర్ ఉద్యోగాలు వెంటనే భర్తీ చేయాలి



నవతెలంగాణ-వనపర్తి

ప్రభుత్వం డీఎస్సీ ఫలితాలను వెంటనే ప్రకటించి టీచర్ల ఉద్యోగాలను భర్తీ చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఎండి.కుతుబ్, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎత్తం మహేష్ డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఉపాధ్యాయుల కొరతతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. 11,062 టీచర్ ఉద్యోగాల భర్తీ కోసం జూలై 18 నుంచి ఆగస్టు 5 వరకు పరీక్ష లు నిర్వహించి ఇప్పటి వరకు ఫలితాలు వెల్లడించలేదన్నారు. ప్రభుత్వం వెంటనే ఫలితాలను ప్రకటించి ఖాళీలను భర్తీ చేసి విద్యార్థుల ఇబ్బందులను తీర్చాలని డిమాండ్ చేశారు. ఫలితాలను వెంటనే ప్రకటించకుంటే ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఏఐవైఎఫ్ జిల్లా ఇన్‌చార్జి జే.రమేష్, ఏఐవైఎఫ్ నాయకులు విష్ణు, చందు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



నవతెలంగాణ -వనపర్తి

వనపర్తి పట్టణం 23వ వార్డుకు చెందిన ఎండీ.యూసుఫ్ అనారోగ్యంతో బుధవారం మృతి చెందాడు. కౌన్సిలర్ నందిమల్ల భువనేశ్వరి శ్యామ్ ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డికి సమాచారం ఇచ్చారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు వనపర్తి పట్టణ అధ్యక్షుడు చీర్ల విజయచందర్ ద్వారా ఆర్థిక సాయం అందజేశారు. కౌన్సిలర్ చీర్ల సత్యంసాగర్, కౌన్సిలర్ నక్క రాములు, టిపిసిసి వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారపోగు వెంకటేష్, జన సమితి జిల్లా అధ్యక్షులు ఖాదర్‌పాషా, గోపాల్పేట్ మండల అధ్యక్షులు విష్ణు బాధిత కుటుంబాన్ని పరామర్శించి నగదు అందజేశారు.

మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించండి

- మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా ప్రధానకార్యదర్శి పుట్ట ఆంజనేయులు
- కలెక్టరేట్ ఎదుట కార్మికుల ధర్నా



కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహిస్తున్న మున్సిపల్ కార్మికులు

నవతెలంగాణ-వనపర్తి

జిల్లాలోని అన్ని మున్సిపాలిటీల్లో పెండింగ్లో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ అనుబంధం) జిల్లా ప్రధాన కార్యదర్శి పుట్ట ఆంజనేయులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులు వనపర్తి జిల్లా కేంద్రంలోని మర్రి కుంట నుండి భారీ ప్రదర్శన చేసి అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేశారు. సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయం అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్‌కు 12 కోర్కెలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులం దరిని పర్మినెంట్ చేయాలని, ఆలోపు కనీస వేతనం రూ.26,000 అమలు చేయాలని,కేటగిరి వారిగా వేతనాలు చెల్లించాలని, ప్రతి నెలా 5వ తేదీ లోగా వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. వనపర్తిలో ఈఎస్ఐ దవాఖానా వెంటనే ప్రారంభించాలన్నారు. 60 సంవత్సరాలు దాటిన వారి పిల్లల పేర్లు వెంటనే నమోదు చేసుకోవాలన్నారు. వాహ నాలన్నిటికీ ఇన్సూరెన్స్ కట్టాలని డిమాండ్ చేశారు. పని ప్రదేశంలో ప్రమాదాలు జరిగితే మున్సిపాలిటీ అన్ని రకాలుగా ఆదుకోవాలని కోరారు. మున్సిపల్ కార్మికులందరికీ ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని, ఇంటి నిర్మాణానికి ఐదు లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం సీఐటీయూ జిల్లా ఉపాధ్య క్షుడు బొబ్బిలి నిక్సన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్, నాన్ పర్మినెంట్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు నందిమల్ల రాములు, మద్దిలేటి, మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్‌యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఎం.చంద్రయ్య, పెబ్బేరు నాయకులు బక్కన్న, వనపర్తి శానిటరీ వర్కర్స్ పట్టణ అధ్యక్షుడు లాల్, కార్యదర్శి గోపాల్, వాటర్ వర్కర్స్ అధ్యక్షులు నరేష్‌గౌడ్, కార్యదర్శి శాంతయ్య, నాయకులు కే.మన్యం, శ్రీనివాసులు, రవిశ్రీ, రాజేష్, వెంకటమ్మ, శాంతమ్మ, సురేందర్, మూర్తి, రాములు, సుజాత, గోపాలమ్మ, చిట్టెమ్మ తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలి: కలెక్టర్

నవతెలంగాణ-వనపర్తి

రానున్న వారం పది రోజులు మరిన్ని వర్షాలు పడే అవకాశం ఉందని అందువల్ల డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు ప్రబలకుండా దోమల నివారణకు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి వైద్య అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. మరో నెల రోజుల పాటు జాగ్రత్తలు తీసుకోవాలని దోమలు ప్రబలకుండా ప్రతి మంగళవారం, శుక్రవారం డ్రైడే కార్యక్రమాలు పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో సైతం డ్రైడే కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. డెంగ్యూ పాజిటివ్ వచ్చిన ప్రాంతంలో క్రమం తప్పకుండా ఫాగింగ్ చేయాలని ఆదేశించారు. జిల్లా లోని అందరూ మల్టీపర్పస్ వర్కర్లకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి వారికి సంబంధించిన వ్యక్తిగత ఆరోగ్య కార్డులు సిద్ధం చేసి ఇవ్వాలని ఆదేశించారు. అదే విధంగా జిల్లాలో 30 సంవత్సరాలు దాటి న ప్రతి ఒక్కరికి డయాబెటిస్ పరీక్షలు నిర్వహించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. ముందుగా అవసరమైన గ్లూకోమీటర్లు, స్ట్రిప్‌లు కొనుగోలు చేయడం అదేవిధంగా ఆశా వర్కర్లకు డయాబెటిస్ పరీక్షలు నిర్వహించడంపై శిక్షణ ఇవ్వాలని ఆదేశించారు. అక్టోబర్ 2వ తేదీ నుండి జిల్లాలో మూడు గ్రామాల్లో పైలట్ ప్రాజెక్టుగా డయాబెటిస్ పరీక్షలు ప్రారంభించే విధంగా ఏర్పాట్లు చేయాలని సూచించారు. రానున్న రెండు సంవత్సరాల్లో జిల్లాలోని 30 సంవత్సరాలు పై బడిన ప్రతి ఒక్కరి ఆరోగ్య వివరాలు అందుబాటులో ఉండేవిధంగా చూడాలన్నారు. ఇందుకోసం ఒక కంప్యూటర్ ప్రోగ్రామింగ్ రూపొందించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి జయచంద్ర మోహన్, వైద్య కళాశాల ప్రిన్సిపాల్ సునందిని, డిప్యూటీ వైద్య ఆరోగ్య అధికారి డా. సాయినాథ్ రెడ్డి, మెడికల్ ఆఫీసర్లు, ప్రోగ్రాం ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.



సమీక్షలో మాట్లాడుతున్న కలెక్టర్ ఆదర్శ్ సురభి

కామ్రేడ్ బర్ధన్ జీవితం స్ఫూర్తిదాయకం : సీపీఐ



నవతెలంగాణ-వనపర్తి

సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి ఏబీ బర్ధన్ పోరాట జీవితం స్ఫూర్తిదాయకమని సీపీఐ, ఎస్ఎఫ్ఐ డబ్ల్యు, జిల్లా నేతలు అన్నారు. బుధవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని సీపీఐ కార్యక్రమంలో ఏబీ బర్ధన్ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు కె.శ్రీరామ్, ఎన్ఎఫ్ఐడబ్ల్యు ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షురాలు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పి.కళావతమ్మ ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు, సీపీఐ పట్టణ కార్యదర్శి జె.రమేష్ జిల్లా కార్యవర్గ సభ్యులు టి.శ్రీహరి, ఏఐటీయూసీ ఉప ప్రధాన కార్యదర్శి, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గోపాలకృష్ణ తదితరులు బర్ధన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బర్ధన్ పార్టీకి చేసిన సేవలను కొనియాడారు. ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా తో ఆయనకు అనుబంధం ఉందన్నారు. ప్రజా పోరాటాలు, ఉద్యమాల్లో 20 సార్లు అరెస్ట్ అయ్యారని, నాలుగేళ్లు జైలు శిక్ష అనుభవించారని, రెండేళ్లు అజ్ఞాత జీవితం గడిపిన పోరాటయోధుడు వర్ధన్‌అని కొనియాడారు. ఆయన నిరాడంబరత ఆదర్శప్రాయమన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ, ఏఐటీయూసీ, ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు చంద్రయ్య, కళావతమ్మ, శ్రీరామ్, రమేష్, శ్రీహరి, గోపాలకృష్ణ, సీఎస్ శెట్టికుతుబ్, ఎత్తం మహేష్, విష్ణు, చందు, తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛతహి సేవా కార్యక్రమం



నవతెలంగాణ-ఆత్మకూర్

ఆత్మకూరు మండల పరిధిలోని మేడపల్లి గ్రామంలో బుధవారం స్వచ్ఛతహీ సేవా కార్య క్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామం లోని ప్రభుత్వ పాఠశాల ఆవరణలో పిచ్చి మొక్కలను తొలగించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో సుజాత మాట్లాడుతూ ప్రజలు రోగాలు బారిన పడ కుండా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి, ఆశ కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగాన్ని పట్టించుకోని ప్రభుత్వాలు

- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆది



సమావేశంలో మాట్లాడుతున్న ఆది

నవతెలంగాణ-పెబ్బేరు

జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ విద్యాసంస్థల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.ఆది ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం పెబ్బేరు మండల కేంద్రంలోని స్వర్ణభారతి కళాశాలలో నిర్వహించిన ఎస్ఎఫ్ఐ కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగ సమస్యలను పరిష్కరించకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నాయన్నారు. ప్రభుత్వాలు,పాలకులు మారుతున్నా విద్యారంగం దుస్థితి మారడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా వ్యా ప్తంగా నెలకొన్న విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

మండల కమిటీ ఎంపిక

అనంతరం జిల్లా అధ్యక్షుడు ఆది ఆధ్వర్యంలో ఎస్ఎఫ్ఐ పెబ్బేరు మండల కమిటీని ఎన్నుకున్నారు. మండల కన్వీనర్‌గా అంజి, కొ-కన్వీనర్‌గా లక్ష్మణ్, కమిటీ సభ్యులుగా మహేష్, శివ, వెంకటేష్, శివకోటి, సందీప్‌లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా సీపీఐ(ఎం) మహిళా మహాసభలు



మహాసభలో పాల్గొన్న మహిళా నాయకులు

నవతెలంగాణ-మదనాపురం

మదనాపురం మండలంలోని అజ్జకోలు గ్రామంలో బుధవారం సీపీఐ (ఎం) గ్రామ మహిళా శాఖ ఒకటవ మహాసభ హరిత అధ్యక్షతన నిర్వహించారు. మహాసభకు జిల్లా, మండల బాధ్యులు సాయిలీల, ఉమా ముఖ్య అతిథులుగా హాజరై కార్యకర్తలకు అవగాహన కల్పించారు. అనంతరం శాఖ కార్యదర్శిగా వాకిటి లక్ష్మిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం సభ్యులు రేణుక, భాగ్య, హరిత, లక్ష్మి, చిన్నమ్మ, జమున, రమాదేవి, సీపీఎం మండల కార్యదర్శి వెంకట్ రాములు, ప్రజానాట్యమండలి జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటేష్, గ్రామ శాఖ కార్యదర్శి మణివర్ధన్, చెన్నయ్య, చిరంజీవి, సత్యన్న తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి వయోవృద్ధుల వారోత్సవాలు

నవతెలంగాణ- వనపర్తి

అక్టోబర్ 1న అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం పురస్కరించుకొని బుధవారం నుంచి వయోవృద్ధుల వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు వనపర్తి జిల్లా సంక్షేమ అధికారిణి లక్ష్మమ్మ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కలెక్టర్ ఆదర్శ్ సురభి తన కార్యాలయంలో వయోవృద్ధుల వారోత్సవాల పోస్టర్ విడుదల చేస్తారని, 26న వృద్ధాశ్రమాల్లో క్రీడా, సాంస్కృతిక కార్యక్రమాలు, 27న వాకథాన్ ర్యాలీ, 28న తల్లిదండ్రుల పోషణ సంక్షేమ చట్టం-2007 అవగాహన, ఎల్డర్ లైన్ టోల్ ఫ్రీ నెంబర్ 14 567 పై అవగాహన సదస్సు, 30న అంగన్‌వాడీ కేంద్రాలు పాఠశాలల్లో గ్రాండ్ పేరెంట్స్ డే నిర్వహణ, అక్టోబర్ 1న జిల్లాస్థాయి అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవంతో ముగుస్తుందని వివరించారు.

పోయిన సెల్ ఫోన్ అప్పగింత

నవతెలంగాణ-ఆత్మకూర్



మండలంలోని గోపన్ పేటకు చెందిన గోవర్ధన్ జూలై 24న గోపాల్‌పేట నుంచి ఆత్మకూర్‌కు వస్తుండగా తన సెల్ ఫోన్ పడిపోయినట్లు ఆత్మకూరు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు ఎస్సై నరేందర్ తెలిపారు. సాంకేతిక సహాయంతో ట్రెస్ చేసి వనపర్తిలో ఫోన్‌ను స్వాధీనం చేసుకొని బుధవారం బాధితుడికి అందజేసినట్లు ఎస్సై తెలిపారు.

ఫార్మసిస్టుల సేవలు విలువైనవి

- జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిణి డా.స్వరాజ్య లక్ష్మి



నవతెలంగాణ-కందనూలు

రోగుల ఆరోగ్యం మెరుగుపరచడంలో ఫార్మసిస్టుల సేవలు విలువైనవని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ స్వరాజ్య లక్ష్మి అన్నారు. బుధవారం జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో ప్రపంచ ఫార్మసిస్టుల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆమె మాట్లాడుతూ ఫార్మసిస్టుల సేవలను కొనియాడుతూ ఆరోగ్య సంరక్షణ వ్యవస్థలో ఫార్మసిస్టు కీలక వ్యక్తులు, వైద్య ఆరోగ్య రంగంలో ఫార్మసిస్టుల పాత్ర ఎంతో కీలకమైనదన్నారు. అనంతరం ఫార్మసిస్టుల దినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసి, ఫార్మసిస్టులను శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా ఉప వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డా.వెంకట్ దాస్, ప్రోగ్రామ్ అధికారులు డా.రవి కుమార్ నాయక్, డా.శ్రీనివాసుల, డా.లక్ష్మణ్, డా.కృష్ణ మోహన్, ప్రభుత్వ ఫార్మసిస్టుల సంఘం అధ్యక్షుడు సురేష్ కుమార్, శ్రీనివాసు లు, వెంకటేష్, బాలరాజు, కుమార్, కుమార చారి ఫార్మసిస్టులు పాల్గొన్నారు.

నూతన ఎంఈఓగా సత్యనారాయణ శెట్టి



నవతెలంగాణ-తిమ్మాజిపేట

మండల నూతన ఎంఈఓగా మండల కేంద్రంలో ఉన్న జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ శెట్టిని నియమిస్తూ బుధవారం విద్యాశాఖ ఉత్తర్వులు జారి చేసింది. ఈ సందర్భంగా వారు పదవి బాధ్యతలు చేపట్టారు. నూతన ఎంఈఓకు టీఎస్ యూటీఎఫ్, పీఆర్‌టీయూ తెలంగాణ సంఘం యూనియన్ నాయకులు శుభాకాంక్షలు తెలిపి శాలువాలతో ఘనంగా సన్మానించారు. గతంలో ఎంఈఓగా విధులు నిర్వహించిన భాస్కర్ రెడ్డికి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ తెలంగాణ మండల అధ్యక్షులు జైపాల్ రెడ్డి, నాయకులు శేఖర్, అమరసింహ రెడ్డి, యూటీఎఫ్ మండల అధ్యక్షులు ఎండీ.నసీర్, ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీనివాస్ తదితరులు వున్నారు.

పోలీస్ స్టోర్ వస్తువులకు వేలంపాట

నవతెలంగాణ-నాగర్‌కర్నూల్ రూరల్

జిల్లాలోని ఓల్డ్ పోలీసు హెడ్ క్వార్టర్ స్టోర్‌లోని సాయుధ దళ పాత వస్తువులకు వేలంపాట నిర్వహిస్తున్నామని ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్టోర్‌లోని సామాన్లు షామియానలు-3, 180ఎంబీ టెంట్స్-8, డ్రాగన్ లైట్స్-11, పీసీ హెల్మెట్స్-7, హ్యాండ్ కప్స్-6, 4ఎంఎం టెంట్-1, 2ఎంఎం టెంట్-1, హిల్ టెంట్-1, టార్చ్ లైట్స్-3, బాడీ ప్రొటెక్టర్-6, పోలీస్ కార్బన్ లాటిస్-45, ప్లాస్టిక్ చైర్స్-52. మొదలైన పాత పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో బహిరంగ వేలం పాట నిర్వహిస్తామన్నారు. ఈ వేలం పాట ఆర్ఐ అడ్మిన్ జగన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తామని తెలిపారు. ఆసక్తి గల వారు 8712657704 ఫోన్ నెంబర్‌ను సంప్రదించాలన్నారు.

జిల్లా సివిల్ సప్లై అధికారి విచారణ

నవతెలంగాణ-తిమ్మాజిపేట



మండలంలోని అవాంచ గ్రామంల్లో బుధవారం జిల్లా సివిల్ సప్లై అధికారి శ్రీనివాసులు విచారణ జరిపారు. గతంలో దుకాణం డీలర్‌పై ఆమె సమీప బంధువు ఫిర్యాదు చేయడంతో సివిల్ సప్లై అధికారితో పాటు తహసీల్దార్, మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ కలిసి విచారించారు. గత కొన్ని సంవత్సరాలుగా డీలర్ చౌకధర దుకాణంలో అందుబాటులో ఉంటుందా.. వినియోగదారులకు బియ్యం సక్రమంగా పంపిణీ చేస్తుందా.. దుకాణంలో అందుబాటులో ఉంటుం దా అనే అంశాలపై గ్రామంలో విచారణ జరిపారు. విచారణ అనంతరం నివేదికను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామన్నారు.

ప్రధాన మంత్రి ఆవాస్ యోజన - అర్బన్ 2.0

నవతెలంగాణ-కందనూలు



ఒడిశా రాష్ట్రంలోని భువనేశ్వర్‌లో మంగళవారం మధ్యాహ్నం 12గంటలకు ప్రధానమంత్రి ఆవాస్ యోజన-అర్బన్ 2.0 కార్యక్రమాన్ని ప్రధానమంత్రి నరేంద్రమోదీ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి మాట్లాడుతూ 5ఏళ్లలో రూ.10లక్షల కోట్లతో రూ.కోటి పట్టణ గృహాలను నిర్మించేందుకు ప్రణాళిక రూపకల్పన చేసినట్లు పేర్కొన్నారు. సంక్షేమ కార్యక్రమాల అమలులో భారతదేశం ముందంజలో ఉందని, పట్టణంలో నివసించే పేదలకు, మధ్య తరగతి ప్రజలకు బాసటగా నిలిచేందుకే ఈ పథకం ప్రవేశ పెట్టామని తెలిపారు. మంగళవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని వీడియో సమావేశ మందిరం నుంచి అదనపు కలెక్టర్ దేవ సహాయం మున్సిపల్ శాఖ అధికారులు ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.

వాగులో కొట్టుకుపోయి రెండు మేకలు మృతి

నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి



మండల పరిధిలోని వెన్నచర్లలో సోమవారం కురిసిన వర్షానికి గ్రామంలోని పెద్ద చెరువు ఉప్పొంగడంతో వెన్నచర్ల గ్రామ రైతు దేవరపాగ లక్ష్మీకాంత్‌కు చెందిన మేకలు పొలంలో మేస్తూ సాయంత్రం ఇంటికి వస్తుండగా భారీ వర్షాని కి చెరువు వాగు ఉప్పొంగి వచ్చిన వరదలో మేకలు పడి కొట్టుకుపోయి మృతి చెందాయని రైతు తెలిపారు. రెండు మేకలకు కలుపుకొని దాదాపుగా రూ.30 వేలు విలువ ఉంటుందని తెలిపారు. అధికారులు స్పందించి పరిశీలించి తనను ఆదుకోవాలని రైతు లక్ష్మీకాంత్ కోరారు.

విద్యార్థులలో మానసిక వైకల్యాన్ని గుర్తించాలి

నవతెలంగాణ-వెల్దండ



సాధారణ పాఠశాలల్లో చిరు విద్యా ర్థులలో గుర్తించని మానసిక వైకల్యాన్ని గుర్తించాలని ఏఎంఓ షర్ఫుద్దీన్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని కొత్త జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భౌతిక శాస్త్ర విభాగంపై పాఠశాల హెచ్ఎం ప్రేమ కుమారి అధ్యక్షతన స్కూల్ కాంప్లెక్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాధారణ పాఠశాలలో చదివే విద్యార్థులలో భిన్న వ్యక్తిత్వాలు, భిన్న అభిప్రాయాలు, మానసిక దోరణలు ఉంటాయని తెలిపారు. పాఠశాల విద్యార్థుల్లో గుర్తించని సూక్ష్మ వైకల్యాలు ఉంటాయన్నారు. వివిధ రకాల వైకల్యాలని మదింపు చేయడానికి ఎన్‌సీఆర్‌టీ ఆధ్వర్యంలో ప్రసస్ట్ యాప్ తీసుకురావడం జరిగిందన్నారు. ప్రసస్ట్ యాప్ డౌన్‌లోడ్ చేసుకునే విధానం అందులో పాఠశాల హెచ్ఎం, టీచర్లు పార్ట్-ఏ ఎలా స్క్రీనింగ్ చేయాలో వివరించారు. ఈ కార్యక్రమంలో సీఎంఓ వెంకటయ్య, ఆర్‌పీ శ్రీనివాసులు, ఐఈఆర్‌పీ వెంకటయ్య పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) ఏరియా మహాసభలను జయప్రదం చేయండి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందికొండ గీత

నవతెలంగాణ-కందనూలు



నాగర్‌కర్నూల్ ఏరియా సీపీఐ(ఎం) మహాసభలను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందికొండ గీత పిలుపునిచ్చారు. బుధవారం సీపీఐ(ఎం) కార్యాలయంలో గోడ పత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అక్టోబర్ 5, 6 తేదీలలో ఈ మహాసభలు నిర్వహిస్తున్నామని తెలిపారు. నిరంతరం ప్రజా సమస్యలపై, కార్మిక, కర్షక హక్కుల కొరకు సీపీఐ(ఎం) పోరాడుతుందన్నారు. దేశంలోనే లౌకిక ప్రజాతంత్ర సామ్యవాద హక్కులను పాలకవర్గాలు కాలరాస్తుంటే ప్రభుత్వ విధానాలపై అలుపెరుగని పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. దేశంలో మతోన్మాదం పెరిగిపోయిందని దానిని అడ్డుకునే శక్తి సీపీఐ(ఎం) పార్టీ మాత్రమేనన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఎన్నికలలో ఇచ్చిన హామీలను సక్రమంగా అమలు చేయడం లేదని, వాటి అమలు కొరకు కూడా పోరాటం నిర్వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి అశోక్, నాయకులు రామయ్య సత్యనారాయణ, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లాను సస్యశ్యామలం చేస్తాం

- నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

నవతెలంగాణ-కొల్లాపూర్



పాలమూరు-రంగారెడ్డి, కల్వకుర్తి నెట్టెంపాడు, బీమా, కోయిల్‌సాగర్ ప్రాజెక్ట్, గట్టు ఇరిగేషన్ ప్రాజెక్టు వేగవంతంగా పూర్తి చేయాలని మా ప్రభుత్వం పట్టుదలతో నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వివరించారు. బుధవారం సమీపంలో ఉన్న నార్లాపూర్ లిఫ్ట్ ఇరిగేషన్ నిర్మాణం చేపడుతున్న అప్రోచ్ కెనాల్ సర్జికల్ కన్నెల్ పంప్ హౌస్ అదేవిధంగా కేఎల్ఐ నీటిని ఎత్తిపోస్తున్న కంపులను నీటి వివరాలపై ఇరిగేషన్ ఉన్నతాధికారులు వాటి వివరాలు తెలియజేశారు. ప్రాజెక్టులు వేగవంతం చేసేందుకు ఆ పనిలో భాగంగానే మంత్రి జూపల్లి కృష్ణారావు, పార్లమెంట్ సభ్యులు మల్లు రవి, ఎమ్మెల్యే వంశీకృష్ణ, ఎమ్మెల్యేలు, ఆర్థిక శాఖ ఉన్నత అధికారులు, ఇరిగేషన్ శాఖ ఉన్నత అధికారులు ఉదండాపురం నుంచి గట్టు బీమా లిఫ్ట్ ఇరిగేషన్ పేస్టు శంకరమ్మ సముద్రం నాగర్‌కర్నూల్ వట్టె పంప్ హౌస్ అన్ని చూసి ఇరిగేషన్ ఆర్థిక శాఖ కో-ఆర్డినేషన్‌తో ఎక్కడెక్కడ వెంటనే నిధులు విడుదల చెయ్యాలో ఎక్కడెక్కడ పనులు వేగవంతం చేయాలని పూర్తిగా పని చేసి ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో చాలా ఫాస్ట్ ట్రాక్ ఇరిగేషన్ పనులు పూర్తి చేయాలని చూస్తున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత జిల్లా వారి పట్టుదల ఆర్థిక మంత్రి బట్టి విక్రమార్క వారి సహకారం క్యాబినెట్ మంత్రుల నిర్ణయాలతో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు ప్రాధాన్యత ఇస్తూ కమిట్‌మెంట్ సిన్సిఆర్ఛీతో పనిచేసేందుకు రెండు నెలలకు ఒకసారి రివ్యూ చేస్తూ వేగవంతం చేస్తామని ఉమ్మడి పాలములను సస్యశ్యామలం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులున్నారు.

కార్మిక సంఘం గుర్తింపు ఎన్నికలలో గెలుపు ఎవరిది..?

- కీలకం కానున్న బీహార్, ఒరిస్సా ఓటర్లు
- కోర్టు ఆదేశాలతో ఎన్నికలు నిర్వహిస్తున్న యాజమాన్యం
- నువ్వా-నేనా అంటున్న ఆనంద్ కుమార్, సూర్య ప్రకాష్ రావు

నవతెలంగాణ-కల్వకుర్తి





కల్వకుర్తి పట్టణ సమీపంలోని సూర్య లత స్పిన్నింగ్ మిల్లులో అక్టోబర్ 1న కార్మిక సంఘం గుర్తింపు ఎన్నికలు నిర్వహించేందుకు కార్మిక శాఖ ఆదేశాలు జారీ చేసింది. హైకోర్టు ఆదేశాల మేరకు యాజమాన్యంతో పాటు కార్మిక శాఖ ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు ప్రారంభించింది. ఈ నేపథ్యంలో కార్మిక సంఘం గుర్తింపు ఎన్నికలలో గెలుపు ఎవరిది అనే చర్చ జోరుగా సాగుతుంది. ఐఎన్‌టీయూసీ కార్మిక సంఘం అభ్యర్థిగా మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్ పోటీ చేస్తుండగా,బీఆర్ఎస్ కార్మిక సంఘం అభ్యర్థిగా సిట్టింగ్ అధ్యక్షులు సూర్యప్రకాశ్‌రావు పోటీలో ఉన్నారు. ఆనంద్ కుమార్‌కు పులి గుర్తు కేటాయించగా, సూర్య ప్రకాష్ రావుకు గంట గుర్తు కేటాయించారు. ఎన్నికలకు మరో వారం రోజులు మాత్రమే గడువు మిగిలి ఉండడంతో ఇరువురు నాయకులు నువ్వా నేనా అనే రీతిలో పోటీ పడుతున్నారు. సూర్యలత స్పిన్నింగ్ మిల్లులో 450 ఓట్లు ఉండగా అందులో బీహార్, ఒరిస్సా తదితర రాష్ట్రాలకు చెందిన దాదాపు 150 మంది ఓటర్లు ఉన్నారు. మిల్లులో ఉన్న క్వార్టర్స్‌లో 294 మంది ఓటర్లు ఉండగా మిగతా ఓటర్లు కల్వకుర్తి పరిసర గ్రామాలలో నివసిస్తున్నారు. మిల్లులోని క్వార్టర్స్‌లో ఉన్న వారి ఓట్లు కీలకంగా మారే అవకాశం ఉంది. అధికార పార్టీ అండదండలతో కార్మిక సంఘం గుర్తింపు ఎన్నికలలో గెలుపొందాలని ఆనంద్ కుమార్ ప్రయత్నిస్తున్నారు. వరుసగా మూడుసార్లు కార్మిక సంఘం అధ్యక్షునిగా కొనసాగుతూ అనుచర వర్గాన్ని కూడగట్టుకున్న సూర్య ప్రకాష్ రావు మరో సారి ఎలాగైనా గెలుపొందాలని ప్రయత్నిస్తున్నారు. దీంతో కార్మిక సంఘం గుర్తింపు ఎన్నికలపై ఆసక్తి నెలకొంది. కార్మిక సంఘం గుర్తింపు ఎన్నికలలో పోటీపడుతున్న నాయకులు గ్రామాలతో పాటు మిల్లు లోపల ఉధతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ ఎన్నికలలో ఎలాగైనా గెలుపొందాలని ఇరువూరు నాయకులు ఎత్తులకు పైఎత్తులు వేస్తూ ముందుకు సాగుతున్నారు. చివరికి గెలుపు ఎవరిని వరిస్తుందో వేచి చూడాలి..?

చెల్లుబాటు కానీ రూ.1000 కరెన్సీ

నవతెలంగాణ-బిజినేపల్లి



అదృష్టం బాలేనప్పుడు అరటి పండు తిన్నా పన్ను విరుగుద్ది అన్నట్లుంది నాగర్‌కర్నూల్ జిల్లా బిజినపల్లి మండలం వెల్గొండ గ్రామానికి చెందిన ఏడుదులపల్లి కర్రెమ్మ పరిస్థితి. అక్షరాల లక్ష రూపాయలు దాచామని సంతోషించాలో.. ఆ (రూ.1000) నోట్లకు ఇప్పుడు విలువ లేదని తెలిసి బాధపడాలో అర్థం కావడం లేదని వాపోయింది. కేంద్ర ప్రభుత్వం 2016 నవంబర్ 8న రూ.1000, రూ.500 నోట్లను రద్దు చేసింది. కరెమ్మ భర్త కొండయ్య కొంత భూమిని కౌలుకు తీసుకుని పత్తిపంట సాగు చేశాడు. ఆ పంటను అమ్మగా లక్ష రూపాయలు వచ్చాయి. ఆ డబ్బులకు మరిన్ని కలిపి ఇల్లు నిర్మించుకోవాలనుకుని, వాటిని ఎవరికీ తెలియ కుండా ఇంట్లోనే జాగ్రత్తగా దాచిపెట్టి మరిచిపోయాడు. రెండేళ్ల క్రితం కొండయ్య చనిపోయాడు. ఈ క్రమంలో కర్రెమ్మ ఇంటిని సర్దుతుండ గా రూ.1000 నోట్ల కట్ట కనిపించింది. ఇంతలోనే వాటికి విలువ లేదని తెలిసి కృంగిపోయింది. బ్యాంకులు స్పందించి తమ కష్టార్జితాన్ని మార్చి నగదు ఇవ్వాలని బాధితురాలు వేడుకుంటుంది.

27న విద్యార్థి గర్జన సభను జయప్రదం చేయండి

- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.నాగరాజు

నవతెలంగాణ-కందనూలు



ఈనెల 27న హైదరాబాద్‌లో నిర్వహించే విద్యార్థి గర్జన సభను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.నాగరాజు పిలుపునిచ్చారు. బుధవారం జిల్లా కేంద్రంలో ఎస్ఎఫ్ఐ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఈనెల 27న హైదరాబాదులో జరిగే విద్యార్థి గర్జనను జయప్రదం చేయాలన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం విద్యా వ్యవస్థను పట్టించుకోకుండా గంభీరమైన మాటలు మాట్లాడుతూ విద్యా వ్యవస్థను నాశనం చేస్తుందన్నారు. దాదాపు నాలుగేళ్ల నుంచి విద్యార్థులకు రావాల్సిన స్కాలర్షిప్‌లు, ఫీజు రియంబర్స్‌మెంట్లు విడుదల చేయక విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. దాదాపు సుమారుగా 8వేల కోట్లకు పైగా స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్‌మెంట్ పెండింగ్‌లో ఉన్నాయన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న ఎంఈఓ పోస్టులను భర్తీ చేయాలన్నారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 25 వేల అధ్యాపక పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రజినీకాంత్, ఎండి. సయ్యద్, ఎం.తారాసింగ్ నాయక్, నాయకులు కార్తీక్, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలు నిర్మూలిద్దాం

- అసిస్టెంట్ కో-ఆర్డినేటర్ ఎం.శ్రీనివాస్ యాదవ్



నవతెలంగాణ-తెలకపల్లి

బాల్య వివాహాలు నిర్మూలిద్దామని కోనేర్ సంస్థ అసిస్టెంట్ కో-ఆర్డినేటర్ ఎం.శ్రీనివాస్ యాదవ్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని చిన్నముద్దునూరు గ్రామంలో బాల్య వివాహాల నిర్మూలనపై ప్రజలకూ అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాల్య వివాహాలను నిరోధించడం, సామాజిక బాధ్యతగా గుర్తించి 18ఏళ్లు నిండని అమ్మాయికి, 21 ఏళ్లు నిండని అబ్బాయికి వివాహం చేయకూడదని, అది చట్ట ప్రకారం నేరమన్నారు. దీనికి గాను రెండేళ్ల జైలుశిక్ష, లక్ష రూపాయల జరిమానాతో పాటు దీనిలో భాగమైన అమ్మాయి, అబ్బాయి, వారి తల్లిదండ్రులు, బంధువులు, పెళ్ళి నిర్వాహకులు, మద్దతుదారులు అందరూ శిక్షింపబడతారన్నారు. బాల్య వివాహాల వల్ల వారి జీవన విధానంలో, మానసిక స్థితిలో పరిపక్వత లేక వారి భవిష్యత్తు జీవితంలో ఎన్ని రకాల నష్టాలు జరుగుతాయో వాటిగురించి తెలియజేస్తానని ప్రతిజ్ఞ చేయించారు. ఎక్కడైనా బాల్యవివాహాలు జరుగుతున్నట్లు నాకు తెలిసినా, నేను చూసినా వెంటనే సంబంధిత అధికారులకు అనగా 'చైల్డ్ లైన్' 1098కి, పోలీస్ శాఖ-100కు, కోనేర్ సంస్థ వారికి, గ్రామకార్యదర్శికి, తహసీల్దారుకు, చైల్డ్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టు అధికారికి, సీడీపీఓ, బీబీపీ హెల్ప్ లైన్ నెంబరు 18001027222 వారికి, అంగన్వాడీ వర్కర్లకు, పాఠశాల టీచర్లకు, ప్రజాప్రతినిధులకు తక్షణమే సమాచారం అందిస్తానని ప్రతిజ్ఞ చేస్తున్నాను. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత స్థానానికి ఎదగాలి : సివిల్ జడ్జి పుట్ట మౌనిక

నవతెలంగాణ-తిమ్మాజిపేట



విద్యార్థులు తమ తల్లిదండ్రులు తమపై పెట్టుకున్న ఆశయాలకు అనుగుణంగా వారి కష్టాన్ని గుర్తించి, వారి ఇష్టానికి అనుగుణంగా ఉన్నతస్థాయి విద్యను అభ్యసించి ఉన్నతమైన స్థానానికి ఎదగాలని జిల్లా సివిల్ జడ్జి పుట్ట మౌనిక కోరారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ ఆదేశానుసారం జిల్లా న్యాయసేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో పలు చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి విజయం సాధించాలనే పట్టుదల పెట్టుకుంటే, చదువుపై శ్రద్ధతో నిరంతరం సాధనతో కూడిన చదువు అవసరమన్నారు. తల్లిదండ్రులు కష్టపడి చదివిస్తున్నందున వారి ఆశయాలకు అనుగుణంగా చదివి వారి కలలను నిజం చేయాలన్నారు. ప్రతి విద్యార్థి తమ జీవితంలో మంచిని స్నేహితుడిగా మలచుకుంటూ, చెడును దూరం ఉంచాలన్నారు. విద్యార్థులు సామాజిక మాధ్యమాలకు బానిసలు కాకుండా తమ జీవిత లక్ష్యాల వైపుకు నడవాలని కోరారు. ప్రతి విద్యార్థి 21ఏళ్లు కష్టపడి చదివితే మీ జీవితం బంగారు భవిష్యత్తు ఉంటుందన్నారు. మీ కుటుంబ సభ్యులు ఎవరైనా కోర్టులో కేసులు పెండింగ్ ఉంటే భూతగాదాలు, క్రిమినల్ కేసులు ఉంటే ఈ నెల 28న మూడవ జాతీయ లోక్ అదాలత్‌లో పరిష్కరించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ సత్యనారాయణ శెట్టి, న్యాయవాదులు శ్యాం ప్రసాద్ రావు, రామ్‌చందర్, భవాని, శ్రీరామ్, కాజా, అబ్దుల్ రహీం, ఉపాధ్యాయులు, విద్యార్థులున్నారు.

హత్య చేసి ఆత్మహత్యగా చిత్రీకరించిన భార్య

- కుటుంబ సభ్యుల ఆరోపణ విచారిస్తున్న పోలీసులు

నవతెలంగాణ-నాగర్‌కర్నూల్



కట్టుకున్న భర్తను హత్య చేసి ఆత్మహత్యగా చిత్రీకరించిన భార్య ఉదంతం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో చోటుచేసుకుంది. స్థానికులు, భర్త బంధువులు తెలిపిన వివరాల ప్రకారం.. నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని బీసీ కాలనీలో సాయి అనే వ్యక్తి నివాసం ఉంటున్నాడు. నెల క్రితం అతనికి గుడిపల్లి గ్రామానికి చెందిన ఓ యువతితో పెద్దల సమక్షంలో పెళ్లి చేశారు. కాగా పెళ్లి అయినప్పటి నుంచి ఆమె భర్తను తరుచూ అవమానప రుస్తూ ఉండేది. రెండు రోజుల ముందు ఫోన్‌లో ఇద్దరు వ్యక్తులతో చాటింగ్ చేస్తూ భర్త సాయికి దొరికిపోయింది. ఈ క్రమంలో మంగళవారం రాత్రి ప్లాన్ ప్రకారం సాయిని హత్య చేసి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు చిత్రీకరిం చింది. స్థానికులు ఇంట్లో ఘటనా స్థలాన్ని పరిశీలిస్తుండగా ఫ్యాన్ రెక్కకు టవల్ కట్టి ఉండడంతో కాలనీవాసులకు అనుమానం వచ్చింది. ఇది ఆత్మహత్య కాదని, ఖచ్చితంగా హత్య అని బుధవారం పోలీస్ స్టేషన్‌లో మృతుని బంధువులు ఫిర్యా దు చేశారు. జిల్లా ఆస్పత్రిలోని మార్చురీలో ఉన్న మృతదేహాన్ని నాగర్‌కర్నూల్ సెకండ్ ఎస్ఐ రమాదేవి పరిశీలించారు. మృతుని బంధువులు ఆందోళనకు దిగారు. ఫోన్‌లో చాటింగ్ చేసిన ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. కేసు దర్యాప్తు చేస్తున్నామని నాగర్‌కర్నూల్ ఎస్సై గోవర్ధన్ తెలిపారు.

పేదలందరికీ ఇళ్ల స్థలాలు, సాగుభూములు ఇవ్వాలి : సీపీఐ(ఎం) జిల్లా నాయకులు

నవతెలంగాణ-పెంట్లవెల్లి



పేదలందరికీ ఇళ్ల స్థలాలు, సాగుభూములు ఇవ్వాలని సీపీఐ(ఎం) జిల్లా నాయకులు డి.ఈశ్వర్ డిమాండ్ చేశారు. బుధవారం సీపీఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రం తహసీల్దార్ జయంతికి అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలోని జటప్రోలు, గోప్లాపూర్, ఏంగంపల్లి, సింగవరం, కొండూరు గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ భూమిని ఇళ్ల స్థలాలను, సాగుభూములను పేదలకు పంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన పేరుతో ఇంటింటి సర్వే నిర్వహించిందని గ్రామాల్లో ఇళ్లస్థలాలు, సాగు భూములు లేని పేదలు ఎంతోమంది దుర్భరమైన జీవితం జీవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు పేదలందరికీ ఇళ్ల స్థలాలు, సాగు భూములు పంచుతామని వాగ్దానం చేసిందన్నారు.కానీ నేటికీ అవి పంపిణీ చేయకుండా కాలయాపన చేస్తుందన్నారు. 78ఏళ్ల స్వతంత్ర కాలంలో పేదలకు ఇళ్ల స్థలాలు, సాగు భూమి కావాలని అడుగుతుంటే కేంద్రంలో ఉండే బీజేపీ ప్రభుత్వం కార్పొరేటర్లకు సంపన్న వర్గాలకు ఊడిగం చేస్తుందని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలపై మండిపడ్డారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేదలందరికీ భూములు పంచకుంటే తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట స్ఫూర్తితో పేదలందరినీ సమీకరించి పెద్ద ఎత్తున భూ పోరాటాలు నిర్వహించి పేదలకు పంపిణీ చేస్తామని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల నాయకులు బి.శ్రీనివాస్, తిమ్మస్వామి, రాజు, గుండమ్మ ఆదిలక్ష్మి, ఖాదర్, రామచంద్రయ్య, వెంకటేశ్వర్లు, లక్ష్మి, కురుమయ్య పాల్గొన్నారు.

ఆరోగ్యానికి పౌష్టికాహారం తప్పనిసరిగా భుజించాలి: వైద్యాధికారి ఆలోచన

నవతెలంగాణ-బిజినేపల్లి



మన జీవితంలో నిత్యం ఆరోగ్యంగా ఉండుటకు ప్రతిరోజు పౌష్టికాహారం తప్పనిసరిగా పూజించాలని లట్టుపల్లి వైద్యాధికారి డాక్టర్ బి.ఆలోచన అన్నారు. బుధవారం మండల పరిధిలోని లట్టుపల్లి గ్రామ రైతు వేదికలో మాత శిశు సంక్షేమ శాఖ ద్వారా ఏర్పాటు చేసిన పోషణ అభియాన్ అవగాహన కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ ఐసీడీఎస్ మాత శిశు అభివృద్ధి ప్రాజెక్ట్ అధికారి ఎం.సంగీత మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలలో నమోదైన గర్భవతులకు, బాలింతలకు తప్పనిసరిగా పౌష్టికాహారంపై అవగాహన కల్పించాలని ఆమె సూచించారు. గర్భస్థ సమయంలో పౌష్టికార విశిష్టత బాలింత సమయంలో తల్లి పాల విశిష్టత చిన్నారుల అభివృద్ధికి పౌష్టికార విశిష్టతను తప్పనిసరిగా సూచించాలన్నారు. అన్ని రకాల విటమిన్లు కలిగిన ఆహారం, పోషకాహారం, ఖనిజ లవణ పదార్థాలు, పచ్చని ఆకుకూరలు, పండ్లు, కూరగాయల అదుపు మొత్తంలో భుజించాలన్నారు. మండల పరిధిలో పద వి విరమణ పొందిన గంగారం, వట్టెం అంగన్వాడీ కార్యకర్తలు వరలక్ష్మి, ఇందిరమ్మ, వట్టెం, మంగనూరు ,ఖానాపూర్ ఆయాలు మాశమ్మ, నాగమ్మ, జాఫర్ బీలను పూలమాలలు, శాలువలతో ఘనంగా సన్మానించారు. పదవీ విరమణ పొందిన వారికి ధ్రువ పాత్రలను అందజేశారు. కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఖాతలప్ప, మహిళా సాధికారత పర్యవేక్షకులు సునీత, సీనియర్ అసిస్టెంట్ రామ్మోహన్, అంగన్వాడీ సూపర్వైజర్లు లక్ష్మీ, పద్మ, రేణుక, శోభారాణి, కృష్ణ వేణి, పద్మ, వనజ, భారతి, ఆరోగ్య కార్యకర్తలు టి. యాదగిరి, బొజ్జమ్మా, సలీం, వరలక్ష్మి అంగన్వాడీ కార్యకర్తలు ఆయాలు, ఆశా కార్యకర్తలు, గర్భిణీలు కౌమారదశ విద్యార్థులు, చిన్నారులు పాల్గొన్నారు.

వెల్దండ రెగ్యులర్ ఎంఈఓగా చంద్రుడు

వెల్దండ : మండల రెగ్యులర్ ఎంఈఓగా చంద్రుడు బుధవారం నియామకమయ్యారు. తెలకపల్లి ఎంఈఓగా బాధ్యతలు నిర్వహిస్తున్న ఆయనకు ఇటీవల వెల్దండతో పాటు మరో నాలుగు మండలాలకు ఇన్చార్జి ఎంఈఓగా అదనపు బాధ్యతలు అప్పగించారు. జిల్లా విద్యాశాఖ అధికారుల ఆదేశాల మేరకు ఆయనను వెల్దండ రెగ్యులర్ ఎంఈఓగా నియమించారు.

నేడు దిశ సమావేశం

కందనూలు : జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ(దిశ) కమిటీ సమావేశాన్ని గురువారం ఉదయం 10.30గంటలకు కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించనున్నట్లు కలెక్టర్ బాదావత్ సంతోష్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డా.మల్లు రవి అధ్యక్షతన కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకాల అమలుపై జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహిస్తామని తెలిపారు. ఈ సమావేశానికి జిల్లాకు చెందిన ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు, దిశా కమిటీ సభ్యులు, హాజరు కానున్నట్లు ఆయన తెలిపారు.

ఉపాధ్యాయుల కృషితో విద్యార్థుల సంపూర్ణ వికాసం

- అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ రామచంద్ర చారి



నవతెలంగాణ-ఊట్కూర్

ఉపాధ్యాయుల సంపూర్ణమైన కృషితో విధి నిర్వహణ చేస్తే పనిచేస్తే విద్యార్థుల సంపూర్ణ వికాసం సాధ్యపడుతుందని, దీనివల్ల ఉత్తమ సమాజ నిర్మాణం కూడా జరుగుతుందని జిల్లా అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ రామచంద్ర చారి అన్నారు. బుధవారం మండల పరిధిలోని చిన్నపొర్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి బదిలీపైన వెళ్లిన ఉపాధ్యాయుల వీడ్కోలు సమావేశంలో ఆయన మాట్లాడుతూ మనకు ఎన్ని కష్టాలు ఉన్న నియమాలను తప్పకుండా పాటిస్తూ విధి నిర్వహణ చేయాలన్నారు. విద్యార్థులపై ఎంతో ప్రభావం చూపుతోందన్నారు. 11 సంవత్సరాల పాటు విధులు నిర్వహించిన ఉపాధ్యాయుల సేవలను ఆయన కొనియాడారు. అనంతరం స్థానిక మాజీ సర్పంచ్ రవీందర్ రెడ్డి, రిటైర్డ్ జీహెచ్ఎం భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని, దాన్ని సార్థకం చేసే దిశగా బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు కృషి చేశారని, వారి సేవలుగా గ్రామం మరిచిపోదన్నారు. జిల్లా, రాష్ట్రస్థాయిలో విద్యార్థులు అనేక పోటీలలో బహుమతులు సాధించిన ఘనత ఉపాధ్యాయుల కృషి వల్లనే జరిగిందన్నారు. ఈ సమావేశంలో బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు నరసింహ, రాయల్ హన్నా, కృష్ణమ్మ, భాస్కర్, శ్రీధర్‌లను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ భీమమ్మ, లలిత, పాఠశాల ఉపాధ్యాయులు సత్యనారాయణ, జగన్నాథరావు, శేషప్ప, నరేందర్, రాజు, తిరుపతి నాయక్, రాజశేఖర్, సవంత, జ్యోతి, చంద్రప్రకాష్ రేవతి, అంబదాస్, సోహెల్‌లతో పాటు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

తెలంగాణ ప్రదేశ్ కమిట అధ్యక్షుని కలిసిన డ్రగన్ షోటో ఖాన్ కరాటే టీం



నవతెలంగాణ-మక్తల్

గాంధీ భవన్‌లో తెలంగాణ టీపీసీసీ ప్రెసిడెంట్ బొమ్మ మహేష్ గౌడ్‌ను డ్రగన్ షోటో ఖాన్ కరాటే, స్పోర్ట్స్ చీఫ్ అడ్వైజర్ మల్లికార్జున్ గౌడ్, కరాటే వ్యవస్థాపకులు సలాం బీన్ ఉమర్, వారి బృందం బుధవారం కలిశారు. వారితో నవంబర్ 17న మక్తల్ ప్రాంతంలో అతిపెద్ద కరాటే బెల్ట్ టెస్ట్ నిర్వహిస్తున్నాం. ఈ కరాటే టెస్ట్‌లో 4వేల నుంచి సుమారు 5వేల విద్యార్థినీ, విద్యార్థులతో అతి పెద్ద బెల్ట్ టెస్ట్ నిర్వహిస్తున్నామని తెలిపారు. కచ్చితంగా నవంబరు 17న చీఫ్ గెస్ట్‌గా మక్తల్ ప్రాంతానికి విచ్చేస్తానని వారు తెలిపారు. అంతేకాకుండా రాబోయే రోజులలో కరాటే ఎంతో ప్రాముఖ్యమైన పాత్ర వహిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో డ్రాగన్ షోటొ ఖాన్ కరాటే, స్పోర్ట్స్ చీఫ్ అడ్వైజర్ మల్లికార్జున్ గౌడ్, నారాయణపేట జిల్లా వైస్ ప్రెసిడెంట్ నయీముద్దీన్ సహాబ్, సెక్రెటరీ షేక్ అబ్దుల్ సలాం, వైస్ ప్రెసిడెంట్ అంజన్ ప్రసాద్, చీఫ్ ఎగ్జామినేనర్ అంబ్రేష్, ట్రెజరర్ విజయ్ కృష్ణ, టోర్నమెంట్ ఇంచార్జ్ మొహమ్మద్ సలీం, నారాయణపేట అర్బన్ ప్రెసిడెంట్ ఎస్.మౌనిక, మక్తల్ ప్రెసిడెంట్ ఎన్.శేఖర్, గద్వాల్ అర్బన్ ప్రెసిడెంట్ అర్పుత్, మహబూబ్‌నగర్ అర్బన్ ప్రెసిడెంట్ మూసిన్, హైదరాబాద్ అర్బన్ ప్రెసిడెంట్ మహిముద్దీన్, కరాటే మాస్టర్లు అశోక్ వెంకటేష్ చాంద్ పాషా ఎస్కే హబీబ్, శిరీష, స్వాతి, అఖిల, అనీలు, తాయప్ప, నవీన్, ధర్మ పాల్గొన్నారు.

స్వచ్ఛతా హి సేవా ర్యాలీ



నవ తెలంగాణ - క్రిష్ణా

స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాల్లో భాగంగా బుధవారం మండల పరిధిలోని హిందూపూర్ గ్రామ మహిళా సంఘాల సభ్యులతో కలసి ర్యాలీ నిర్వహించారు. గ్రామంలోని ప్రధాన వీధిల్లో పరిసరాల పరిశుభ్రతపై నినాదాలు చేస్తూ ర్యాలీగా వెళ్లారు. స్వచ్ఛత ప్రతిజ్ఞ చేశారు. అనంతరం ఎంపీడీవో జనయ్య, ఎంపీవో విజయలక్ష్మి స్వచ్ఛత కార్యక్రమంలో పాల్గొని రోడ్లను ఊడ్చి స్వచ్ఛపరిచారు. ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రటరీ, గ్రామస్తులు పాల్గొన్నారు.

విద్యాధికారిగా నిజాముద్దీన్

- నోడల్ అధికారికి అదనపు బాధ్యతలను అప్పగించిన ప్రభుత్వం



నవతెలంగాణ-క్రిష్ణా

కృష్ణా మండల విద్యాధికరిగా నిజాముద్దీన్ ను ప్రభుత్వం మంగళవారం నియమించింది. మండల పరిధిలోని ముడుమాల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడుగా, మండల నోడల్ అధికారిగా విధులు నిర్వహిస్తున్న నిజాముద్దీన్ ను ప్రభుత్వం అదనపు బాధ్యతలను అప్పగించింది ఈ సందర్భంగా మండలంలో విద్యా సమస్యల పరిష్కారానికి, పాఠశాల పర్యవేక్షణ మెరుపడుతుందని మండల విద్యావేత్తలు హర్షం వ్యక్తం చేశారు. ఇప్పటివరకు 7 మండలాలకు ఇన్చార్జిగా ఉన్న గోపాల్ నాయక్ ఉన్నారు, ఈ సందర్భంగా మండల ఉపాధ్యాయులు,ఆ సంఘాల నేతలు ఆయనను శాలువా పూలమాలలతో అభినందించారు.

వట్టెం రిజర్వాయర్‌ను త్వరగా పూర్తి చేయాలి

- ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి

నవతెలంగాణ-కందనూలు

నియోజకవర్గంలోని వట్టెం రిజర్వాయర్ పనులను త్వరితగతిన పూర్తి చేసి నియోజకవర్గ రైతుల పూర్తి ఆయకట్టుకు నీరందించే విధంగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, సాగునీటి శాఖ ఉన్నతాధికారులను కోరారు. బుధవారం ఉమ్మడి పాలమూరు జిల్లాలో పర్యటనలో భాగంగా జిల్లాలోని నార్లాపూర్-వట్టెం రిజర్వాయర్ పనులను మంత్రుల బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఆర్థిక, సాగునీటి శాఖల ఉన్నతాధికారులు ఎమ్మెల్యేలు మంత్రులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో అనేక మంది రైతులు వ్యవసాయాన్ని రిజర్వాయర్‌పై ఆధారపడి కొనసాగిస్తున్నారని తెలిపారు. వెంకటాద్రి రిజర్వాయర్‌తో పాటు భక్త మార్కండేయ ప్రాజెక్టు పనులను పూర్తి చేసి సాగునీరు అందించి రైతుల ప్రయోజనాలు కాపాడాలని కోరారు. సమావేశంలో మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్లానింగ్ కమిటీ వైస్ చైర్మన్ చిన్నారెడ్డి, ఎంపీ మల్లు రవి, ఉమ్మడి పాలమూరు జిల్లా ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.



స్వచ్ఛత హీ సేవ స్వభావ స్వచ్ఛత సంస్కార్ స్వచ్ఛత



నవతెలంగాణ-మక్తల్

మండల పరిధిలోని మాద్వర్ గ్రామంలో స్వచ్ఛత పర్యావరణానికి హాని కలిగించే వస్తువులు వాడవద్దని ప్రతి ఇంటికి మొక్కలను పెంచాలని తెలియజేస్తూ ఇంటి పక్కల పరిశుద్ధంగా ఉంచుకోవాలి. ఇంటికి పక్కన నిలువ నీరు గుంతలు ఉంచుకోకూడదు. డెంగ్యూ లాంటి వ్యాధులు వస్తాయని తెలియజేస్తూ వర్షాకాలంలో నీటిని వేడి చేసుకొని గోరువెచ్చటి నీళ్లు తాగాలి. మనం పరిశుద్ధంగా ఉండి మన పక్కింటి వారిని కూడా పరిశుద్ధంగా ఉంచాలని స్వచ్ఛందంగా మన గ్రామాన్ని పారిశుద్ధ గ్రామంగా తీర్చిదిద్దురమన్నారు. కిరాణం, హోటల్ యజమానులు తమ చెత్తని చెత్తబుట్టిలోనే వేసి తమ బాధ్యతను మరవద్దని గ్రామపంచాయతీ సెక్రెటరీ రాజేష్ అన్నారు. కార్యక్రమానికి ఫీల్డ్ అసిస్టెంట్ కర్నే శ్రీనివాసులు, వీఓఏ గుడిసె రాజు, బొక్కి లక్ష్మణ్, గ్రామపంచాయతీ సిబ్బంది నరేష్, మహిళలు, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం పోస్టర్ విడుదల



నవతెలంగాణ- నారాయణపేట

అక్టోబర్ 1న అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ వృద్ధుల గౌరవం వారి ప్రేమ శ్రేయస్సు గురించిన వారం రోజుల ప్రోగ్రామ్ ప్రణాళిక పోస్టర్‌ని ఆవిష్కరించారు. అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం ప్రతిజ్ఞ చేశారు. సెప్టెంబర్ 25 నుండి అక్టోబర్ 1 వరకు వారం రోజుల వరకు వివిధ కార్యక్రమాలు ప్రణాళిక ప్రకారం నిర్వహించాలని తెలిపారు.

సెప్టెంబర్ 26న వృద్ధాశ్రమాలలోని వయోవృద్ధుల క్రీడా, సాంస్కృతిక కార్యక్రమాలు 27న వాకతాన్ ర్యాలీ, 28న తల్లి దండ్రుల పోషణ, సంక్షేమ చట్టం-2007, ఆరోగ్య సంరక్షణ పై అవగాహన సదస్సు, 29న సర్పంచ్, పంచాయితీ సెక్రట రీలకు తల్లిదండ్రుల పోషణ, సంరక్షణ చట్టం 2007పై అవగాహన, ఎల్డర్ లైన్ టోల్ ఫ్రీ నెంబర్ 14567పై అవగా హన సదస్సు, 30న అంగన్వాడీ కేంద్రాలలో, పాఠశాలలో గ్రాండ్ పేరెంట్స్ డే నిర్వహణ, అక్టోబర్ 1న జిల్లాస్థాయి అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవంతో ముగుస్తుందని జిల్లా కలెక్టర్ తెలిపారు.

కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి జయ, సీడీపీవో వెంకటమ్మ, ఇఓ శ్రీలత, క్షేత్ర స్థాయి అధికారి సాయి వయో వృద్ధుల కమిటీ మెంబెర్స్ ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జిలాల్లో పోలీస్ డ్యూటీ మీట్



నవతెలంగాణ-నారాయణపేట

డీజీపీ ఆదేశాల మేరకు నారాయణ పేట జిల్లా పరిధిలోని ఉన్న పోలీస్ అధికారులకు, సిబ్బందికి జిల్లా ఎస్పీ కార్యాలయంలో బుధవారం పోలీస్ డ్యూటీ మీట్‌ను డీసీఆర్‌బీ డీఎస్పీ మహేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్పీ యోగేష్ గౌతమ్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మొట్ట మొదటిసారిగా తెలంగాణ స్టేట్ పోలీస్ డ్యూటీ నిర్వహిస్తున్నామన్నారు. ప్రజలకు న్యాయం జరగాలంటే సరైన ఆధారాలు నేర దర్యాప్తు చాలా కీలకమైనదన్నారు. ఈ రోజు జిల్లా పరిధిలోని అధికారులకు, సిబ్బందికి సైంటిఫిక్ క్రైమ్ ఇన్వెస్టిగేషన్ ఈవెంట్‌లో ఒక ఆడ, మగ మనిషి డెడ్ బాడీలను, హిట్ అండ్ రాన్ యాక్సిడెంట్‌ని ఆర్టిఫిషియల్‌గా ఏర్పాటు చేసి వాటిపై టెస్ట్ నిర్వహించారు. ఫారెన్సిక్ సైన్స్, క్రైమ్ ఇన్వెస్టిగేషన్, క్రిమినల్ లా, వ్రాత పరీక్ష, మెడికో లీగల్ టెస్ట్ ఓరల్ టెస్ట్ లిఫ్టింగ్ అండ్ ప్యాకింగ్ ఆఫ్ ఎక్స్ బిట్స్ ప్రాక్టికల్ టెస్ట్, ఫింగర్ ప్రింట్ సైన్స్ ప్రాక్టికల్ అండ్ ఓరల్ టెస్ట్, క్రైమ్ సీన్ ఫోటోగ్రఫీ ప్రాక్టికల్, పోలీస్ పోర్ట్రైట్ ప్రాక్టికల్ అండ్ రిటన్ టెస్ట్, అబ్జర్వేషన్ టెస్ట్ ప్రాక్టికల్ అండ్ రిటన్ టెస్ట్, యాంటి సబాటేజ్ చెక్ ఈవెంట్‌లో వెహికల్ సెర్చ్, గ్రౌండ్ సర్చ్, రూమ్ సెర్చ్, యాక్సిస్ కంట్రోల్, కంప్యూటర్ అవేర్నెస్ కాంపిటీషన్ ఈవెంట్‌లి లో కంప్యూటర్ అవేర్నెస్ ఆఫీస్ ఆటోమేషన్, ప్రోగ్రామింగ్ ఎబిలిటీ, డాగ్ స్క్వాడ్ కాంపిటీషన్ ఈవెంట్‌లో ట్రాకింగ్, ఎక్స్ప్లోజివ్ , నార్కోటిక్స్, సెర్చ్, పోలీస్ ఫోటోగ్రఫీ కాంపిటీషన్, పోలీస్ వీడియోగ్రఫీ కాంపిటీషన్ ఈవెంట్స్ నిర్వహించారు. ఇందులో ప్రతిభ కనబరిచిన వారు తెలంగాణ రాష్ట్రస్థాయిలో నిర్వహించే డ్యూటీ మీట్‌కే ఎంపిక చేస్తామన్నారు. ఈ పోలీసు డ్యూటీ మీట్ వలన చట్ట అమలు, అంతర్గత భద్రత నైపుణ్యంను పెంపొందించడానికి, నేరాలను శాస్త్రీయంగా గుర్తించడం, దర్యాప్తు చేయడం కోసం పోలీసు అధికారులలో, సిబ్బందిని ప్రోత్సహించడం లక్ష్యంగా నిర్వహిస్తామన్నారు. డ్యూటీ మీట్‌లో పాల్గొనేవారు ఒకరి నుండి మరొకరు అనుభవాలు పొందగలరు, వృత్తిపరమైన పనితీరు యొక్క సామర్థ్యం, మెరుగుదలకు ఉపయోగపడుతుందన్నారు. పరిశోధన, పోలీస్ ఫోటోగ్రఫీ, కంప్యూటర్ అవేర్నెస్, స్పెషల్ కెనైన్ యూనిట్ పోటీలు, విధ్వంస నిరోధక తనిఖీలు, పోలీస్ వీడియోగ్రఫీకి శాస్త్రీయ సహాయాలు, పోలీసు డ్యూటీ మీట్ చట్టాన్ని అమలు చేసే సిబ్బందికి వారి సామర్థ్యాలను మెరుగుపరచడానికి మరియు ఉత్తమ పద్ధతులను నేర్చు కోవడానికి ఒక వేదికగా పనిచేస్తుందన్నారు. నారాయణపేట జిల్లా పరిధిలోని అధికారులు సిబ్బంది రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరిచి నారాయణపేట జిల్లా పోలీసుకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎండీ.రియాజ్, డీఎస్పీ ఎన్.లింగయ్య, సీఐలు చంద్రశేఖర్, రాజేందర్ రెడ్డి, ఆర్ఐ నరసింహ, ఎస్ఐలు సునీత, భాగ్యలక్ష్మి రెడ్డి, అశోక్ బాబు, రమేష్, కృష్ణంరాజు, జిల్లా పరిధిలోని పోలీసు అధికారులు, సిబ్బంది, బీడి టీం, డాగ్స్ స్క్వాడ్ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంణా పోషణ అభియాన్



నవతెలంగాణ-ఊట్కూర్

మండల కేంద్రమైన ఊట్కూర్‌లోని గ్రామ పంచాయతీ దగ్గర అంగన్వాడీ టీచర్ల ఆధ్వర్యంలో బుధవారం పోషణ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌సీ డాక్టర్ ఐసీడీఎస్ సూపర్వైజర్ అంజలి పంచాయతీ కార్యదర్శులు శ్రీనివాస్, ఓఎంఐఎఫ్ కన్వీనర్ హజమ్మ ఉమా, సామాజిక కార్యకర్త కె.నారాయణ, అంగన్వాడీ టీచర్లు, వైద్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

కంపలు, చెట్లు తీసివేసిన మున్సిపల్ సిబ్బంది



నవతెలంగాణ-మక్తల్

మక్తల్ మున్సిపాలిటీలో గత కొన్ని రోజుల క్రితం వెంకటరమణ కాలనీ వాసులు ఎమ్మెల్యేకు, కమిషనర్‌కు పలు సమస్యలపై వినతిపత్రం అందజేశారు .మున్సిపాలిటీ అధికారులు స్పందించి వెంకటరమణ కాలనీకి జేసీబీ సాయంతో కంపలు, చెట్లు రోడ్లు క్లీన్ చేశారు. కాలనీవాసులు మక్తల్ మున్సిపాలిటీ కమిషనర్‌కు, 7వ వార్డ్ ఆఫీసర్ నాగరాజుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కాలనీవాసులు మాకు రోడ్లు, కంపలే కాకుండా డ్రైనేజీ, బోరు, మిషన్ భగీరథ నీరు వచ్చేటట్లు మున్సిపాలిటీ అధికారులు మా కాలనీపై ప్రత్యేక దృష్టి పెట్టి చేయించాలని కాలనీవాసులు కోరారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టర్ వీరేష్, కాలనీవాసులు శ్రీధర్, వెంకటేష్, సాయి, నర్సింలు, జగన్నాథ్ రెడ్డి, సంతోష్, శ్రీనివాస్, మహమూద్, కుర్వ వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

27న విద్యార్థి గర్జన సభను జయప్రదం చేయండి : ఎస్ఎఫ్ఐ



నవతెలంగాణ - నారాయణపేట

పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజు రియంబర్స్‌మెంట్, మెస్ కాస్మోటిక్ చార్జీలను విడుదల చేయాలని ఈనెల 27న హైదరాబాద్‌లో జరిగే విద్యార్థి గర్జనను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో నారాయణపేట జిల్లా కేంద్రంలో స్థానిక బీసీ బాయ్స్ హాస్టల్ దగ్గర బుధవారం 27న చలో హైదరాబాద్ కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నరహరి మాట్లాడుతూ దాదాపు నాలుగేళ్ల నుంచి విద్యార్థులకు రావాల్సిన స్కాలర్‌షిప్‌లు, ఫీజు రియంబర్స్‌మెంట్లు విడుదల చేయక విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. సుమారుగా 8 వేల కోట్లకు పైగా స్కాలర్‌షిప్, ఫీజు రియంబర్స్‌మెంట్ పెండింగ్‌లో ఉందన్నారు. జిల్లా వ్యాప్తంగా 13 మండలాలు ఉంటే 3 మండలలాకు మాత్రమే రెగ్యులర్ ఎంఈఓ ఉన్నారు. మిగతా 10 మండలాలకు ఏ ఒక్క రెగ్యులర్ ఎంఈఓ లేని పరిస్థితి ఏర్పడిందని అన్నారు. ఖాళీగా ఉన్న ఎంఈఓ పోస్టులను భర్తీ చేయాలన్నారు. కళాశాల హాస్టల్‌లో శిథిల అవస్థలో ఉన్న పరిస్థితి ఉంది. అద్దె భవనంలో ఉన్న హాస్టల్‌కి సొంత భవనాలు నిర్మించాలి. పెరిగిన ధరలకు అనుకూలంగా మెస్ కాస్మోటిక్ చార్జీలు పెంచాలి. అదేవిధంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ గురుకుల సమస్య లను పరిష్కరించే మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలి. అదే విధంగా శిథిలావస్థలో ఉన్న పాఠశాలలో మరమ్మత్తులు చేయించాలి పాఠశాలలో మధ్యాహ్న భోజనానికి నిధులు పెంచాలి. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 25వేల అధ్యాపక పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ పవన్, జిల్లా నాయకులు నరేష్, భాను, శ్రీకాంత్ పాల్గొన్నారు.

పూలే స్ఫూర్తితో కుల నిర్మూలనకై పోరాడుదాం : సీపీఐ ఎంఎల్



నవతెలంగాణ-నారాయణపేట

జ్యోతిరావు పూలే స్థాపించిన సత్యశోధక్ సమాజ్ స్థాపన 151వ వార్షికోత్సవం సందర్భంగా నారాయణపేట జిల్లా కేంద్రంలో భగత్ సింగ్ భవన్‌లో సీపీఐ(ఎంఎల్) ఆధ్వర్యంలో కుల నిర్మూలన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ పార్టీ జిల్లా నాయకులు బోయిన్‌పల్లి రాము అధ్యక్షత వహించగా ముఖ్యవక్తగా సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం. కృష్ణ,సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ పార్టీ జిల్లా కార్యదర్శి బి.రాము మాట్లాడుతూ ఆదిమ సమాజంలో మనుషులందరూ సమానంగా జీవించాలన్నారు. భారత దేశంపై ఆర్యుల దండయాత్ర తర్వాత పరిణామ క్రమంలో కులము ఏర్పడిందని అన్నారు. మనుషుల మధ్య వివక్షత మంచి విషయం కాదని వివక్షకు వ్యతిరేకంగా ఉద్యమించాలన్నారు. చాతుర్వర్ణ వ్యవస్థ అమానవీయ విలువలను నేర్పుతోందన్నారు. వృత్తుల ఆధారంగా కులాన్ని ఏర్పాటు చేశారని చెప్పారు. కుల నిర్మూలన పోరాటంలో కార్మికులు, కర్షకులు, యువకులు, విద్యార్థులు మహిళలు కలిసికట్టుగా పోరాడాలని పిలుపునిచ్చారు. కుల వివక్షను పాటిస్తున్నటువంటి సిద్ధాంతాలకు వ్యతిరే కంగా నిలబడాలన్నారు. వీటికి వ్యతిరేకంగా 1873 సెప్టెంబర్ 24 తారీఖున జ్యోతిరావు పూలే సత్యశోధక సమాజ్ సంస్థను స్థాపించి పోరాట రూపాన్ని ఎన్నుకొన్నారన్నారు. ప్రజల మధ్య ఐక్యతను సమానత్వ భావనను పెంపొందించడంలో జ్యోతిరావు పూలే ఆదర్శనీయడని తెలిపారు. స్త్రీలకు చదువు కావాలని పూలే భార్య అయిన సావిత్రికి చదువు నేర్పి మహిళలకు విద్య అందించే విధంగా ముందుకు నడిపారన్నారు. పూలే స్థాపించిన సత్యశోధకు సమాజ్ ఏర్పడి 150 సంవత్సరాలు గడిచిన సమాజంలో కులం నేటికీ కొనసాగుతుందన్నారు. సమాజ మార్పు కోసం కుల నిర్మూలన కోసం, పోరాడినటువంటి ఎందరో మహానుభావులను ఆదర్శంగా తీసుకొని కార్మిక వర్గం రైతాంగం ముందుకు పోవాలన్నారు. అంటరానితనం, రెండు గ్లాసుల పద్ధతి, లేకుండా చేయాలన్నారు. కులాంతర వివాహాలు చేసుకున్న వారిని ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ పార్టీ డివిజన్ కార్యదర్శి కాశీనాథ్, జిల్లా నాయకులు బి.యాదగిరి, జయలక్ష్మి, మండల కార్యదర్శి బి.నరసింహ, డివిజన్ నాయకులు ప్రశాంత్, బాలకృష్ణ పాల్గొన్నారు.

ఊట్కూర్ : కులతత్వం మత విద్వేషాలను వ్యతిరేకంగా పోరాటాలని సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర నాయకులు ఎం.కృష్ణ, డివిజన్ కార్యదర్శి సలీం అన్నారు. మహాత్మ జ్యోతి రావు పూలే స్థాపించిన సత్యశోధక్ సేవా సమితి 152 ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండలం పరిధిలోని బిజ్వార్ గ్రామంలో శ్రామిక భవన్‌లో కుల నిర్మూలన జరగాలని మత విద్వేషాలు వ్యతిరేకిస్తూ అవగాహన సదస్సు నరసింహ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1873 సెప్టెంబర్ 24న పూణేలో సత్యశోధక్ సేవాసమితిని ఏర్పాటు కావించి 151 సంవత్సరాల క్రితం మహాత్మ జ్యోతిబాపూలే కులం మూలాలను బ్రాహ్మణీయ భావజాలానికి వ్యతిరేకంగా అనేక రచనలను గులాం గిరి,లాంటి సామాజిక విషయాలను పరిశోధించి రచనలు వ్రాసి స్త్రీ విద్యకై తన జీవిత సహచరి అయిన సావిత్రిబాయిలకు తానే విద్య నేర్పించి దళితులకు స్త్రీలకు విద్యను సామాజిక చైతన్య కార్యక్రమాలను నిర్వహించారన్నారు. సామాజిక మార్పు కోసం అనేక ఉద్యమాలు కుల వివక్షతకు వ్యతిరేకంగా, కులాన్ని రూపుమాపుటకై పూలే, పెరియార్ రామస్వామి, అంబేద్కర్ అంటరానితనానికి వ్యతిరేకంగా దళితులకు సమాన గౌరవం ఇవ్వాలని కుల నిర్మూలన జరగాలని అనేక సాంఘిక పోరాటాలు నిర్వహించారన్నారు. దళితులకు అంటరాని కులాలకు దేవాలయాల ప్రవేశం, కులాంతర వివాహాలు, సహపంక్తి భోజనాలు, కులాల మధ్య ఐక్యత కోసం అనేక కార్యక్రమాలు నిర్వహించారన్నారు. నేడు సమాజంలో మూఢనమ్మకాలుతో కుల మత విద్వేషాలను రెచ్చగొట్టి ప్రజల మధ్య ఐక్యతను దెబ్బతీస్తున్నదన్నారు. కుల నిర్మూల కోసం ఐక్యమవాలని, వర్గ దోపిడీ కుల పీడనా వ్యతిరేకంగా ప్రజలు పోరాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల నాయకులు పీవైఎల్ జిల్లా నాయకులు బాలకిషన్ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ పొర్ల నరసింహ, గ్రామ నాయకులు లొట్టి గోవిందు, తిరుపతి, జీ.గోవర్ధన్ రెడ్డి, పీడీఎస్‌యూ నాయకులు జోగు అనిల్, పరుశరాం, కె.ఆశప్ప, రాజు పాల్గొన్నారు.



కేజీబీవీలలో ఖాళీల భర్తీకి ప్రతిపాదన : డీఈఓ

నవతెలంగాణ-నారాయణపేట

నారాయణపేట జిల్లాలోని కేజీబీవీలలో ఖాళీగా ఉన్న స్పెషల్ ఆఫీసర్, సీఆర్‌టీ, పీజీసీఆర్‌టీ పోస్టులను భర్తీ చేయుటకు గత సంవత్సరం జూలై 2023లో నిర్వహించిన అర్హత పరీక్షలో ఉత్తీర్ణులైన అభ్యర్థులతో ప్రస్తుతం ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేయుటకు ప్రతిపాదించినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్ ఘని బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున 1:3 జాబితాలో ఉన్న అభ్యర్థులు ఒరిజినల్ సర్టిఫికెట్లతో పాటు ఒక సెట్ జిరాక్స్ ఈ నెల 27న ఉదయం 10గంటలకు సర్టిఫికెట్ వెరిఫికేషన్ కోసం నారాయణపేట ఎర్రగుట్ట, యాదగిరి రోడ్డు వద్ద గల కేజీబీవీ నారాయణపేట నందు హాజరు కావాలని డీఈఓ కోరారు. ఆయా సబ్జెక్టులలో 1:3 జాబితాలోనున్న అభ్యర్థుల వివరాల తో పాటు సర్టిఫికెట్స్ జాబితా తీసుకురావాల్సినవి **deonarayanpet.weebly.com** యందు పొందుపరచబడినదని తెలిపారు.

సమాచార హక్కు చట్టం అవగాహన సదస్సు కరపత్రాలు విడుదల



మరికల్ : మరికల్ మండల కేంద్రంలోని సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎలిగండ్ల వెంకటేష్ ముదిరాజ్, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో సెప్టెంబర్ 30న సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ తరఫున నిర్వహిం చబోయే సమాచార హక్కు చట్టం-2005 అవగాహన సదస్సు సంబంధించిన కరపత్రాలను మండల ఎమ్మార్వో జమీల్ విడుదల చేశారు. కార్యక్రమంలో అసెంబ్లీ నాయకులు సందకృష్ణ, మండల కమిటీ సభ్యులు పోలమేని రామకృష్ణ, రాజు తదితరులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాల పట్ల జాగ్రత్త వహించాలి

- నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్

జోగులాంబ గద్వాల : డ్రగ్స్, గంజాయి లాంటి మత్తు పదార్థాలు కుటుంబంతో పాటు సమాజాన్ని విచ్ఛిన్నం చేస్తాయనీ, కల్లులో కూడా నిషేధిత మత్తు పదార్థాలు కలుపుతున్న నేపథ్యంలో దీనిపై కూడా ప్రత్యేక దృష్టి పెట్టాలనీ నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ రంజిత్ కుమార్ అన్నారు. నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేసి గ్రామాలలో డ్రగ్స్, గంజాయి లాంటి మత్తు పదార్థాలు విస్తృతంగా వ్యాపిస్తున్నట్లు వార్తలొస్తున్న టువంటి నేప థ్యంలో దానివల్ల కలిగే నష్టాలను, ఇబ్బందులను, సమాజానికి కలిగే చేటును తదితర అంశాల గురించి వివరించారు. గ్రామాలలో ముఖ్యంగా యువత డ్రగ్స్, గంజాయి లాంటి నిషేధిత మత్తు పదార్థాలకు బానిసలై విచక్షణ కోల్పోయి ఉన్మాదులుగా మారి అనేక అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడడం వల్ల కుటుంబాలే కాకుండా సమాజం కూడా విచ్ఛిన్నమవుతుందని, గ్రామాలలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి కార్యకర్తలు, నాయకులు ఇలాంటి విషయాలపై సమాచారం వస్తే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడమే గాక వాటి వల్ల కలిగే నష్టాన్ని కూడా వివరించాల్సిన బాధ్యత మనందరి పైన ఉన్నదని అన్నారు. ఇప్పటికే జిల్లాల్లో మహిళల పట్ల అనేక లైంగిక కేసులు నమోదవుతున్నాయని, పాఠశాలలకు, కాలేజీల కి వెళ్లే పిల్లలపై, ఇంట్లో ఉన్న యువత పైన ప్రత్యేకమైన దృష్టి పెట్టాల్సిన అవసరం ఉన్నదన్నారు. సంబంధిత అధికారులు కూడా నిషేధిత మత్తు పదార్థాల సరఫరాపై, వినియోగంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. కొందరు రాజకీయ నాయకుల అండదండలతో ఇలాంటి కార్యక్రమాలకు పాల్పడుతున్నారని వీరిపై సంబంధిత అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే కల్లులో నిషేధిత మత్తు పదార్థాలు కలుపుతున్నట్లు వస్తున్న వార్తల నేపథ్యంలో అధికారులు దృష్టి సారించాలన్నారు. ఇప్పటికే న్యూడ్ కాల్స్ వ్యవహారంతో ప్రజలు అభద్రతకు లోనవుతున్నారన్నారు. త్వరలో దీనిపై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి నడిగడ్డ హక్కుల పోరాట సమితి ప్రజల్లో కూడా అవగాహన కల్పించే దిశగా ముందుకు వెళ్తుందన్నారు. కార్యక్రమంలో కన్వీనర్ బుచ్చిబాబు నాయకులు ప్రేమ్ రాజ్, బలరాం నాయుడు, రంగస్వామి, వెంకట్రాములు , గోవిందు, అడవి ఆంజనేయులు, మల్దకల్, వెంకటేష్, నజుముల్లా, కృష్ణ, మౌలా, అమోష్, లక్ష్మన్న, భూపతి, నేతన్న రాముడు, సర్వేష్, గోపాలు, రేనప్ప, వన్నప్ప, భీమన్ గౌడ్, అంజి, సామేలు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జోగులాంబ-గద్వాల
గురువారం | సెప్టెంబర్ 26, 2024 | www.navatelangana.com

త్వరితగతిన పనులు పూర్తిచేయాలి

- కలెక్టర్ బీ.ఎం సంతోష్



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

పాఠశాలల్లో పెండింగ్‌లో ఉన్న పనులను త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ బీ.ఎం సంతోష్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. బుధవారం ఐ.డీ.ఓ.సీ కాన్ఫరెన్స్ హాల్‌లో కేజీబీవీ ప్రిన్సిపాల్స్, ఎంఈఓలు, ఇంజినీర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అమ్మ ఆదర్శ కమిటీలో పెండింగ్‌లో ఉన్న పనులు త్వరగా పూర్తి చేయాలని ఇంజినీర్ అధికారులను ఆదేశించారు. అసిస్టెంట్ ఇంజినీర్ల పనులపై సమగ్ర నివేదికను సిద్ధం చేయాలని, వారి ప్రస్తుత నిర్మాణ పనులు, మంజూరైన మొత్తం నిధులు, కేజీబీవీలకు సంబంధించిన సమా చారం, తదితర విష యాలను నివేదిక రూపంలో సమర్పించాలని పీ.ఆర్.ఈ.ఈ.లకు ఆదేశిం చారు. జిల్లాలోని ప్రతి కేజీబీవీ పాఠశాలలో నీటి సరఫరా, మరుగుదొడ్లు, శాని టేషన్ పనులను పూర్తి చేయలని ఆదేశించారు. కేజీబీవీ పాటశాలల్లో సమ స్యలు తెలుసుకొని, వాటిని త్వరగాతిన పరిష్కరించడం జరుగుతుందన్నారు. పాఠశాల ప్రాంగణంలో అనుమతి లేకుండా ఎవరు ప్రవేశించకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ఎవరైనా అనధికారికంగా పాఠశాల ప్రాంగణంలోకి ప్రవేశిస్తే, ప్రిన్సిపాల్స్‌పై కఠిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని కేజీబీవీ ప్రిన్సిపల్స్ లకు ఈ సందర్భంగా హెచ్చరించారు.పాఠశాలలో ఎలాంటి సమ స్యలు తలెత్తకుండా జాగ్రత్తలు నిర్వహి ంచాలని ఆదేశించారు. పాఠశాలల్లో ఏవైనా సమస్యలు ఉన్నప్పుడు సంబంధిత పంచాయతీ కార్యదర్శి లేదా మున్సి పాలిటీ అధికారులను, లేదా మండల విద్యాధికారులకు తెలియజేయాలన్నారు. ముఖ్యంగా నీటి కనెక్షన్లు, శానిటేషన్ సమస్యల విషయంలో చర్యలు తీసుకో వాలని సూచించారు. మండల విద్యాధికారులు పాఠశాలల సమస్యలపై ఎప్పటికప్పుడు పర్యవేక్షించలన్నారు. కేజీబీవీలను శుభ్రంగా ఉంచుకోవాలని ప్రిన్సిపాల్స్‌ను ఆదేశించారు. పాఠశాలల్లో గల సమస్యలు త్వరగా పరిష్కరిం చేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావే శంలో అదనపు కలెక్టర్ నర్సింగ రావు, పంచాయతీరాజ్ శాఖ ఈ.ఈ. దామోదర్ రావు, మండల విద్యా శాఖ అధికారులు, కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల ప్రిన్సిపాళ్లు, ఇంజినీర్లు తదితర అధికారులు పాల్గొన్నారు.

మంత్రికి ఆహ్వానం



నవతెలంగాణ - అలంపూర్

జోగులాంబ బాలబ్రహ్మేశ్వర స్వామి దేవస్థానంలో నిర్వహించే జోగు లాంబ అమ్మవారి దసరా శరన్నవరాత్రి మహోత్సవాలకు అటవీ, పర్యావరణ, దేవాదయ ధర్మాదాయ శాఖామాత్యులు కొండా సురేఖను ఆహ్వా నిస్తూ ఆహ్వాన పత్రికను బుధవారం ఆలయ ఈఓ పురేందర్ కుమార్, ఆలయ ప్రధాన అర్చకులు ఆనంద్ శర్మలు మంత్రిని హైదరాబాద్ జూబ్లీహిల్స్ లోని వారి నివాసంలో కలిసి అందజేశారు. మంత్రికి జోగులాంబ అమ్మవారి శేష వస్త్రాలు, చీరె సమర్పించి తీర్థప్రసాదాలను అందజేశారు. బ్రహ్మోత్సవాల వాల్ పోస్టర్‌ను మంత్రి ఆవిష్కరించారు.తెలంగాణలోనే ఏకైక శక్తిపీఠమైన అలంపూర్ జోగులాంబ అమ్మవారి దసరా శరన్నవరాత్రి మహోత్సవాలను అత్యంత వైభవో పేతంగా నిర్వహించేందుకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని మంత్రి ఆలయ ఈవోను ఆదేశించారు. బ్రహ్మోత్సవాలకు హాజరయ్యే భక్తులకు అన్ని సౌక ర్యాలను కల్పించేందుకు గాను ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని సూ చించారు. ప్రసాద్ స్కీం నిధులతో నిర్మించిన నూతన భవనంలో భక్తులకు అన్న దానం, వసతీ కల్పించే దిశగా చర్యలు చేపట్టాలని నిర్దేశించారు. జోగులాంబ దేవాలయంలో అక్టోబర్ 3 నుంచి 12 వరకు జరిగే దసరా శరన్న వరాత్రి మహోత్సవాలను పురస్కరించుకుని ప్రభుత్వం తరపున మంత్రి జోగుళాంబ అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించనున్నట్లు ఆలయా కార్యనిర్వాహణాధికారి పురేందర్ కుమార్ తెలిపారు.

ఎన్నికలకు సిద్ధం కావాలి : బీఎస్పీ



నవతెలంగాణ - మల్దకల్

స్థానిక సంస్థల ఎన్నికలకు బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆకేపోగు రాంబాబు, గద్వాల నియోజకవర్గ ఇన్‌చార్జీ బండారి ఎస్ రాజు పిలుపునిచ్చారు. బుధ వారం మల్దకల్ మండల కేంద్రంలో మండల అధ్యక్షులు గోవిందు ఏర్పాటు చేసిన ముఖ్యనాయకుల సమావేశానికి ఆయన హాజరై మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలలో సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీలకు పోటీ చేయడానికి కార్యకర్తలు సిద్ధంగా ఉండాలన్నారు. స్థానిక ఎన్నికలలో బీఎస్పీ గెలుపుకి పార్టీ నాయకులు, కార్యకర్తలు క్షేత్రస్థాయిలో పార్టీ నిర్మాణాన్ని చేపట్టాలన్నారు. మహనీయుల సిద్ధాంతాన్ని ప్రజలకు చేరువ చేయాలన్నారు. డాక్టర్ బాబాసా హెబ్ అంబేద్కర్ ఇచ్చిన ఓటు హక్కు విలువపై ప్రజలకు తెలియ జేయాలని పిలుపునిచ్చారు. మండలంలో పార్టీని బలోపేతం చేసి స్థానిక సంస్థల ఎన్నిక లలో ఫలితాలను రాబట్టాలని కార్యకర్తలకి దిశ నిర్దేశం చేశారు. ఈ సమా వేశంలో జిల్లా ఉపాధ్యక్షులు మణికుమార్, జిల్లా కార్యదర్శి వెంకటేష్ నాయక్, మండల ఉపాధ్యక్షులు బి. రాజు, ప్రధాన కార్యదర్శి నరేష్ కుమార్, రాజేష్ మరియు బెంజమెన్ ఇతరులు ఉన్నారు.

డీఈఓకు వినతి



నవతెలంగాణ - గట్టు

ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేసే వరకు విద్యా వాలంటీర్లను నియమిం చాలని గురువారం డీఈవోకి వినతి పత్రం అంద జేశా రు. ఈ సందర్భంగా కొమ్ముల ప్రవీణ్ రాజ్ మాట్లాడుతూ తెలంగాణ వ్యాప్తంగా ఉపాధ్యాయుల కొర త ఉందన్నారు. జోగులాంబ గద్వాల జిల్లాలో చాలా స్కూళ్లలలో 360 మంది విద్యా ర్థులు ఉంటే ఒకరిద్దరూ మాత్రమే ఉపాధ్యా యులు ఉండటంతో విద్యా ర్థులకు సరైన చదువు అందకపోవడంతో పాటు సరైన టైమ్‌కి సిలబస్ పూర్తి కాక విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి నెలకొందన్నారు. ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేసేవరకు విద్యార్థులకు నష్టం జరగకుండా విద్యా వాలం టీర్లను నియమించి జోగులాంబ గద్వాల జిల్లాలో విద్యార్థులకు చదువు అందిం చాలని కోరారు. ఈ కార్యక్రమంలో తీన్మార్ మల్లన్న టీం జోగులాంబ గద్వాల జిల్లా కో- కన్వీనర్ నీలనరసింహులు, యూత్‌కాంగ్రెస్ నాయకులు ప్రసాద్, తిరుమల్ తదితరులు పాల్గొన్నారు.

బాలిక మృతికి కారణమైన వారిని..
అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలి

నవతెలంగాణ - ధరూర్

ఉమిత్యాల గ్రామ దళిత మైనర్ బాలిక మృతికి కారణమైన వారిని అరెస్టు చేయాలని డీవీఎంసీ సభ్యులు, ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షులు మాచర్ల ప్రకాష్, జిల్లా యువ నాయకులు బల్గేర సునంద్, తీన్మార్ మల్లన్న టీం జిల్లా అధ్యక్షులు కొమ్ముల ప్రవీణ్‌లు డిమాండ్ చేశా రు. బుధవారం బాధిత కుటుంబసభ్యులను వారు పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జోగులాంబ గద్వాల జిల్లా కేటీదొడ్డి మండ లం ఉమిత్యాల గ్రామంలో నిరుపేద దళిత కుటుంబానికి చెందిన మైనర్ బాలికను జగదీశ్వర్‌రెడ్డి, జయచంద్ర , వీరేష్ ల లైంగిక వేధింపులకు గురి చేయడంతో నాలుగు రోజుల క్రితం పురుగుల మందు తాగి చనిపోయినట్లు తెలిపారు. ప్రభుత్వం బాధిత కుటుంబాన్ని ఆదుకుని పరిహారం కింద ఇల్లు, మూడెకరాల భూమి, రూ.50 లక్షలు చెల్లించాలని డిమాండ్ చేశారు.

పంటలను పరిశీలించిన వ్యవసాయ శాస్త్రవేత్తలు

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల/గట్టు

పాలెం పరిశోధన కేంద్రం శాస్త్రవేత్తలు బుధవారం గద్వాల మండల పరిధిలోని గోన్పాడు పంట పొలాలను పరిశీలి ంచారు. అధిక వర్షాల వల్ల కంది, పత్తి పంటలు దెబ్బతిన్నాయని శాస్త్రవేత్తలు తెలిపారు. వర్షాల వల్ల దెబ్బతిన్న పంటలకు సస్యరక్షణ చర్యలు చేపట్టాలన్నారు. కంది పంటలో ఆకుముడత, పచ్చ పురుగు సోకిందని తెలిపారు. క్లోరో పారిపాస్ ఎకరానికి 500ఎంఎల్‌ను పిచికారి చేయాలని రైతులకు సూచించారు. అలాగే గట్టు మండలంలోని ఆలూరు గ్రామంలో పత్తి, ఆముదం పంటలను పరిశీలించారు. పత్తి పంటలో ఎర్ర తెగులను గుర్తించారు. వాటి నివారణకు మెగ్నీషియం సల్ఫేట్ ఆముదంలో లద్దపురుగు గ్రహించారు వాటి నివారణకు ఇమామెక్టిన్ బెంజైట్ 1 ఎకరాకు 80 గ్రాములుపిచికారి చేయాల్సిందిగా రైతులను సూచించారు. ఆయా కార్యక్రమాలలో శాస్త్రవేత్తలు డాక్టర్ నలిని, డాక్టర్ శంకర్, డాక్టర్ సాదయ్య, డాక్టర్ ఈశ్వర్ రెడ్డి, డాక్టర్ మల్లారెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి సక్రియ నాయక్, సహాయ వ్యవసాయ సంచాలకులు సంగీతలక్ష్మి, మండల వ్యవసాయ అధికారి ప్రతాప్ కుమార్, వ్యవసాయ విస్తరణ అధికారి హిందుజా గ్రామ రైతులు , శాస్త్రవేత్తలు డా" శంకర్ డా" సైదన్న డా" మల్లారెడ్డి డా" ఈశ్వర్ రెడ్డి మండల వ్యవసాయ అధికారి హనుమంత్ రెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారి ప్రకాష్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

బీడు భూములను సస్యశ్యామలం చేస్తాం

- రాష్ట్ర మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల/ గట్టు

ఉమ్మడి మహబూబ్ నాగర్ జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేసి భూములను సస్యశ్యామలం చేస్తా మని రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఎం ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు. బుధవారం గట్టు ఎత్తిపోతల పథకం ప్రాజెక్టును పరిశీలించడానికి రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి వచ్చిన మంత్రు లకు స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి గట్టు ఎత్తిపోతల పథకం పనులకు సంబంధించిన పూర్తి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో ఆరుసార్లు ఎమ్మెల్యేగా ఓసారి ఎంపీగా వరు సగా ఎన్నికై ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో కూడా మంత్రిగా పని చేసి జిల్లాపై పూర్తి అవగాహన ఉందన్నారు. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో మంత్రిగా ఉన్నప్పుడు ఉమ్మడి మహబూబ్ నాగర్ జిల్లా ఇన్చార్జిగా ఉండి అప్పుడు కూడా ఈ ప్రాజెక్టులను పర్యటించడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి నాయక త్వంలో ఉన్న ప్రభుత్వంలో అందరం కూడా ఉమ్మడి మహ బూబ్ నాగర్ జిల్లాలో ఇరిగేషన్ ప్రాజెక్ట్ లకు ఎంత వీలైతే అంత పనులను చేపట్టి పూర్తి చేయించాలని ఉద్దేశంతో ముందుకు పోతున్నామని తెలిపారు. ఈరోజు కూడా ప్రత్యేకంగా జిల్లా మంత్రి, ఎంపీ, మరి ప్లానింగ్ బోర్డ్ వైస్ చైర్మన్, రాష్ట్ర ఫైనాన్స్, ఇరిగేషన్ శాఖల అధి పతులతో కలసి క్షేత్రస్థాయిలో విషయాన్ని అవగాహన చేసుకుని పనులు వేగవ ంతం చేసి, కొత్త పనులు మంజూరు ఇవ్వడానికి బయలుదేరామని తెలిపారు. పాలమూరు రంగారెడ్డి, కల్వకుర్తి, నెట్టెంపాడు, బీమా, కోయిల్ సాగర్ పెండింగ్ లో ఉన్న పనులను గట్టు ప్రాజెక్టు పనులన్నింటినీ తూచా తప్పకుండా ప్రభుత్వం పూర్తి చేయడానికి కట్టుబడి పనిచేస్తామని తెలిపారు. ర్యాలంపాడుకి రిజర్వాయర్ కెపాసిటీ పెంచడానికి, లీకులు మరమత్తులు చేసేందుకు తప్పనిసరిగా ప్రభు త్వంపై ఒత్తిడి తెచ్చి పూర్తి చేస్తామని అన్నారు. 10 టిఎంసి పైన పెంచడానికి అదనపు స్టోరేజ్ కెపాసిటీ సృష్టించడానికి ఆర్థిక వనరులను చూసుకొని డి పి ఆర్ సిద్ధం చేసి ముఖ్యమంత్రి ఆమోదంతో పనులు చేపడు తామని తెలిపారు. ఆలంపూర్ లో ఆర్డీఎస్ విషయం అదే విధంగా మల్లమ్మ కుంట రిజర్వాయర్ విషయంలో కూడా తప్పనిసరిగా చర్యలు చేపడతామన్నారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో గల ప్రాజెక్టులన్ని చిత్తశుద్ధితో వచ్చే మూడు నాలుగు సంవత్సరాలలో పనులన్నింటినీ పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ మహబూబ్‌నగర్ జిల్లాలో కృష్ణానది ప్రారంభం నుంచి జూరాల ప్రాజెక్టు వరకు ఉమ్మడి జిల్లా జూరాలపై ఆధారపడి ఉందని అన్నారు. జూరాలపై రెండు లక్షలు నెట్టెంపాడు పై రెండు లక్షలు బీమా ప్రాజెక్టు పై రెండు లక్షలు మొత్తం ఆరు లక్షల ఎకరాలు జూరాల కెపాసిటీ ఉండగా వర్షాకాలంలో రెండు నెలలలో రిజర్వాయర్ నిండని సమయంలో నీటి కరువు ఏర్పడుతుందని, అందుకొరకు గట్టు ఎత్తిపోతల లాంటి పథకాలు చేపట్టి పూర్తి చేసి సమస్యను పరిష్కరిస్తామని అన్నారు. కర్ణాటక పై ఆధారప డకుండా అన్ని ప్రాజెక్టులకు నీరు ఇచ్చే విధంగా కృషి చేస్తా మని అన్నారు. మన జిల్లా వాసి అయిన ముఖ్యమంత్రి ఉమ్మడి జిల్లా ప్రాజెక్టుల పూర్తి కొరకు కృషి చేస్తారని తెలి పారు. నాగర్ కర్నూల్ ఎంపీ మల్లురవి మాట్లాడుతూ గట్టు ఎత్తిపోతల పథకం పనులను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్లి త్వరగా పూర్తి చేయించేలా కృషి చేస్తామని అన్నారు. తమ ప్రభుత్వ హయాంలో ఉమ్మడి పాలమూరు జిల్లాలోని అన్ని ప్రాజెక్టులను పూర్తిచేసి సస్యశ్యామలం చేస్తామని అన్నారు.ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ గట్టు ఎత్తిపోతల పథకం1.36 టీ ఎం సీ లతో రూపొందిం చబడిందని, ప్రస్తుతం జూరాల పై ఆధారపడకుండా గట్టు ఎత్తిపోతల పథకాలను విస్తరించి నీటి నిల్వ చేయడం ద్వారా తెలంగాణ కర్ణాటక ప్రాంతాలకు కూడా సాగునీరు అందించే అవకాశం ఉందని అన్నారు. నూతన టెక్నాలజీతో గట్టు ఎత్తిపోతల పథకంలో 15 టిఎంసిల నుండి 25 టిఎంసిల వరకు నీటిని నిలువ చేసేందుకు ఇంజనీరింగ్ అధికారులు తగు ప్రణాళిక సిద్ధం చేస్తారని తెలిపారు. అలాగే ర్యాలం పాడు రిజర్వాయర్ రెండు టీఎంసీల నుండి నాలుగు టీఎంసీలకు పెంచేందుకు వచ్చే ఏడాది వరకు పనులు పూర్తి చేసేలా కృషి చేస్తున్నట్లు తెలిపారు. రెండు టీఎంసీల నుంచి నాలుగు టీఎంసీల నీటి నిలువ జరిగితే రెండవ పంటకు కూడా అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి, కలెక్టర్ బీఎం సంతోష్, ఎస్పీ శ్రీనివాసరావు, ఇరిగేషన్ ఆర్థిక శాఖ, రాష్ట్ర కార్యదర్శులు రామకృష్ణారావు, ఈ ఎన్ సీ అనిల్, అదనపు కలెక్టర్లు నరసింగరావు, శ్రీనివాసరావు, ఆర్డీవో రామచందర్, ఇరిగేషన్ ఈఈ రహీముద్దీన్ పాల్గొన్నారు.

ఉత్తమ్ కుమార్ రెడ్డికి స్వాగతం..

గట్టు పరిధిలోని నల్ల సోమనాద్రి ఎత్తిపోతల రిజర్వాయర్ పనుల పరిశీలనకు రాష్ట్ర మంత్రిఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, ఎంపీమల్లు రవి లకు హెల్ ప్యాడ్ వద్ద జెడ్పీ మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ గద్వాల నియోజకవర్గ ఇన్‌చార్జీ సరిత తిరుపతయ్య, కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్‌సీనియర్ నాయకులు, కార్య కర్తలతో కలిసి శాలువాతో సన్మానించి, పుష్పగుచ్ఛాం ఇచ్చి స్వాగతం పలికారు. అనంతరం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కాన్వాయ్‌లో సరితమ్మ రిజర్వాయర్‌కు బయలుదేరారు.







దళితులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలి : సీపీఐ(ఎం)



నవతెలంగాణ - అలంపూర్

అలంపూర్ పట్టణంలోని సంతమార్కెట్ కాలనీ దళితులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జీ రాజు, రేపల్లె దేవదాసు ఎమ్మార్పీఎస్ టీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రేమ దాసు డిమాండ్ చేశారు. బుధవారం సంత మార్కెట్ దళితవాడ లోని దళితులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతూ సంత మార్కెట్ కాలనీ నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. తహ సీల్దార్ కార్యాలయం ముందు బైటాయించి ధర్నా చేశారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసీల్దార్ మంజులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2009 వరదల్లో సంత మార్కెట్ దళితవాడలో ఉన్న దళిత కుటు ంబాలు సర్వస్వం కోల్పోవడం జరిగిందని అన్నారు. 150 దళిత కుటుంబాలు ఉన్న ఒక్క కుటుంబానికి స్థలం ఇవ్వలేదని విమర్శించారు. పట్టణ సెంటర్లో ఉన్న సంత మార్కెట్ కాలనీ దళి తులు వరద నీటిలో పూర్తిగా మునిగిపోవడం జరిగిందని, గత 15 సంవత్సరాలుగా పాలకులు అధికా రుల దృష్టికి తెచ్చిన ఇండ్ల స్థలాలు ఇవ్వడం లేదని విమర్శించారు. వరద నీటిలో మునగని వారికి ఇండ్ల స్థలాలు ఇచ్చి వాస్తవంగా మునిగిన సంత మార్కెట్ దళితులకు ఇళ్ల స్థలాలు ఇవ్వకపోవడం దళితుల పట్ల నిర్లక్ష్యానికి నిదర్శనం అని అన్నారు. దళితవాడపై పాలకులకు, అధికారులకు ఎందుకు అంత వివక్ష అని ప్రశ్నిం చారు. దళితుల పట్ల సవతి తల్లి ప్రేమ చూపిం చకుండా వరద నీటిలో మునిగిన ప్రతి దళిత కుటుం బానికి ఇంటి స్థలం కేటాయించాలని కోరారు. గతంలో తహసీల్దార్ కార్యా లయం ఎదుట ధర్నా చేసి దరఖాస్తు పెట్టుకుంటే అధికారులు విచారణ చేశా రని, ఇప్పటివరకు స్థలాలు ఇవ్వలేదని, ఇంటి స్థలం లేక ఒకే ఇంటిలో రెండు, మూడు కుటుంబాలు దుర్భరమైన జీవితం గడుపుతున్నారన్నారు. ఇంటి జాగా ఇచ్చి ఇంటి నిర్మాణం కొరకు ఇందిరమ్మ పథకం కింద ఐదు లక్షలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామంలో వరద నీటిలో మునిగిన దళిత కుటుంబాలకు ఇళ్లస్థలాలు ఇవ్వకపోవడం వివక్ష కాదా అని అన్నారు.10 రోజు లలో ఇండ్ల స్థలాలు ఇవ్వా లని , లేనిపక్షంలో తహసీల్దార్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరిం చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి నరసింహ, అయ్యప్ప, సంత మార్కెట్ కాలనీ ప్రజలు సామేలు, యాకోబు, శేఖర్, జయన్న, చిన్న మద్దిలేటి, నాగన్న, అబ్రహం, శేషమ్మ, వెంకటలక్ష్మి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

నిందితులపై హత్యాయత్నం కేసు నమోదు చేయాలి

- ప్రజా సంఘాల డిమాండ్



నవతెలంగాణ - ధరూర్

మహబూబ్ నగర్ జిల్లా, మునిమోక్షం గ్రామంలో బుడగ జంగాలపై దాడి చేసిన నింది తులపై హత్యాయత్నం కేసు నమోదు చేయాలని ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రం రోడ్లు, భవనాల శాఖ గెస్ట్ హౌస్‌లో సమావేశం నిర్వహించిన అనంతరం డీఎస్పీ వెంకటేశ్వర్లుకు వినతిపత్రం అందజేశారు. అనంతరం అంబేద్కర్ ప్రజా సంఘం రాష్ట్ర అధ్యక్షులు కట్టెల మల్లేశం, బుడగ జంగం హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షుడు కొడిగంటి నరసింహులు మాట్లాడుతూ మునిమోక్షం గ్రామంలో ముదిరాజ్ కులానికి చెందినవారు ఒక పథకం ప్రకారం బుడగ జంగాల కాలనీపై దాడీ చేసి ఏడుగురిని గాయపరిచారని అన్నారు. ఇందులో ఇరువురు తీవ్రగాయాల పాలై ప్రాణాపాయ స్థితిలో చికిత్స తీసుకున్నారన్నారు. ఒకసారి దాడీ చేయడమే కాకుండా, మరో మారు దాడి చేసేందుకు కత్తులు తదితర మారణా యుధాలతో దాదాపు 20 మంది బుడగజంగం కాల నీలో ప్రవేశించగా గ్రామస్తులు అడ్డుకున్నారని వివరి ంచారు. ఇంత జరిగిన కఠిన చర్యలుతీసుకోవడంలో పోలీసులు విఫలమయ్యారని విమర్శించారు. హన్వాడ పోలీసు స్టేషన్‌లో నమోదు చేసిన కేసు నామమాత్రంగా ఉందన్నారు. స్వాతం త్ర్యం సిద్ధించి ఏళ్లు గడిచిన ఇప్పటికి దళితులు స్వేచ్ఛగా బతికే పరిస్థితులు లేవని ఆవేదన వ్యక్తం చేశారు. నల్లా నుంచి మంచినీళ్ల కోసం ప్లాస్టిక్ పైప్ వేసుకున్నందుకు దాడీ చేశారంటే కుల పిచ్చి ఎంత వరకు ఎక్కిందో అర్థం చేసుకోవాలని అన్నారు. మా నవ తావాదులు, లౌకికవాదులు ఈ ఘటనను ఖండించాలని పిలుపునిచ్చారు. ఇది రాజ్యాంగం కల్పిం చిన ప్రాథమిక హక్కును హరించి వేయడమే అవుతుందన్నారు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని ఈ విధంగా దాడీ చేయడం కూడా చట్ట వ్యతిరేకమని వివరి ంచారు. వీరిపై కఠిన చర్యలు తీసుకుంటే తప్పా మరో మారు ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా నిలువరించలేమని ఉద్ఘాటించారు. నింది తులపై హత్యాయత్నం కేసు నమోదు చేసి, వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహి స్తా మని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంబే ద్కర్ ప్రజా సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు జేడి. రమే ష్, రాష్ట్ర కమిటీ సభ్యులు బుడగ జంగం వెంక టేష్, బేడ బుడగ జంగం హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు ఎడవల్లి వీరప్ప, రాష్ట్ర ప్రధాన కార్య దర్శి కళ్లెం శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు సిరిగిరి శ్రీని వాస్, వికారాబాద్ జిల్లా అధ్యక్షులు మోతే తిరుపతయ్య సిరిగిరి సాయిలు,బాధితులు పాల్గొన్నారు.

బడిబయటి పిల్లలు బడిలో ఉండాలి

నవతెలంగాణ - గట్టు

బడి బయట పిల్లలు పాఠశాలలో చేరేలా ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి/ గట్టు మండల ప్రత్యేక అధికారి డాక్టర్ ప్రియాంక అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ ఆదేశాలనుసారం గట్టు , కేటీదొడ్డి మండలాలలో ఎక్కువ మంది విద్యార్థులు కాటన్ సీడ్ పనులకు వెళ్తున్నారని, హాజరు శాతం పడిపోతున్నందున ప్రత్యేకంగా డ్రాప్ అవుట్ విద్యార్థులను చైల్డ్ లేబర్" టీమ్‌లు ఏర్పాటు చేసి జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి/ గట్టు మండల ప్రత్యేక అధికారి ఆధ్వర్యంలో డ్రాప్ ఔట్ పిల్లలను బడికి పంపాలని జిల్లా పరిషత్ పాఠశాలలోని విద్యార్థులు పొలాల్లో మండల అధికారులు పర్యటించి పిల్లలను బడికి పంపాలని తల్లి దండ్రులకు మోటివేషన్ చేశారు. జెడ్.పీ.హెచ్.ఎస్ అరగిద్దలో 10 వ తరగతి విద్యార్థులకు జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి, పిల్లల భవిష్యత్తు కై కెరీర్ గైడెన్స్, మోటివేషన్ క్లాసెస్ నిర్వహించి, విద్యార్థులకు దిశ నిర్దేశం చేశారు. అరగిద్ద జిల్లా పరిషత్ లో 15 మంది డ్రాప్ ఔట్ స్టూడెంట్‌ను గుర్తించి పాఠశాలకు రెగ్యులర్గా హాజరు కావాలి అని చేశారు ఇట్టి కార్యక్రమం లో ఎంఈఓ నల్లరెడ్డి, హెచ్ఎం జయుర్ బెగ్ , నీతి అయోగ్ కో ఆర్డినేటర్ , డీసీపీఓ నరసింహ , సీఆర్ పీ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుల అరెస్ట్



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల/గట్టు

గట్టు ఎత్తిపోతల పథకాన్ని పరిశీలించేందుకు మంత్రులు విచ్చేసిన సందర్భంగా జిల్లా బీఆర్ఎస్ నాయకులను పోలీసులు అరెస్టు చేసి కేటీదొడ్డి మండల పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా బీ ఆర్ ఎస్ నాయకులు మాట్లాడుతూ గట్టు ఎత్తిపోతుల పథకం నుంచి కర్ణాటక ప్రాంతానికి నీళ్లను తరలించకూడదన్నారు. తరలిస్తే పోరాటంను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అరెస్టైన వారిలో బాసు హనుమంతు నాయుడు, కురువ పల్ల య్య, డాక్టర్ విజయకుమార్ తదితరులు ఉన్నారు. గటు మండ లం పర్యటనకు విచ్చేస్తున్న రాష్ట్ర మంత్రులను కలిసి, గట్టు పోతుల పథకంలో రైతులు భూమి విషయంలో నియోజకవర్గంలో రుణ మాఫీ కానీ రైతుల పక్షాన మంత్రులకు వినతిపత్రం ఇచ్చేందుకు, గద్వాల పట్టణం నుంచి గట్టుకు బయలుదేరేందుకు వెళ్లిన బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు బాసు హనుమంతు నాయుడు పార్టీ జిల్లా నాయకులను పోలీస్‌లు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా బాసు హనుమంతు నాయుడు మాట్లాడుతూరైతుల సమస్యలపై మంత్రులకు వినతిపత్రం ఇచ్చేందుకు వెళు న్న మమ్మల్ని అరెస్టు చేయడం ఏమిటని ప్రశ్నించారు. నియోజకవర్గ వ్యాప్తంగా చాలామంది రైతులకు రుణమాఫీ కాలేదని, దీనిపై ప్రశ్నిస్తే, అరెస్టు ఎందుకు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

గట్టు ఎత్తిపోతల పథకం ద్వారా..
కర్నాటకకు నీటిని తరలిస్తే నడిగడ్డకు తీవ్ర నష్టం

- బీఆర్ఎస్ జిల్లా నాయకులు బాసు హనుమంతు నాయుడు

నవతెలంగాణ - ధరూర్

గట్టు ఎత్తిపోతల పథకం ద్వారా కర్నాటకకు నీటిని తరలిస్తే నడిగడ్డకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని బీఆర్ఎస్ జిల్లా నాయకులు బాసు హనుమంతు నాయుడు అన్నారు. బుధవారం కేటీ.దొడ్డి మండల పోలీస్ స్టేషన్ నుంచి విడుదల చేసిన, అనంతరం స్టేషన్ ఆవరణలో బాసు హనుమంతు నాయుడు విలేకరులతో మాట్లాడారు. మన రాష్ట్రంలో పేరుకే ప్రజాపాలన, ఆచరణలో మాత్రం నిర్బంధాలతో పరిపాలన చేస్తున్నారని అన్నారు. కర్నాటకకు మన నీటిని తరలిస్తే చూస్తూ ఊరుకోమని అన్నారు. గట్టు ఎత్తిపోతల పథకం ద్వారా కర్ణాటక కూడా నీళ్ల ఇస్తే మొత్తం గట్టు మండలాన్ని ఖాళీ చేయాల్సి వస్తుందని, అక్కడి రైతుల మొత్తం భూమి కోల్పోవలసి వస్తుందని అన్నారు. అక్కడి రైతులతో కలిసి ప్రాజెక్టును అడ్డుకుంటామని అన్నారు. గతంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం గట్టు ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేసి ఉంటే, ఇప్పుడు 4 రిజర్వాయర్లు అవసరం లేదని అన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా చాలామంది రైతులకు రుణమాఫీ కాలేదని, వెంటనే రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శేఖర్ నాయుడు, కురువ పల్లయ్య మాజీ సర్పంచ్ సామేలు, మోనేష్, తిరుమలేష్, టీఆర్ఎస్ వెంకటేష్, ముని, ఎస్.రాము, రాజు నాయుడు, బాసు గోపాల్, రాయపురం వీరేష్, వెంకటేష్, టీ.రవి, తిప్పయ్య , నరసింహులు, హమోద్, మజ్ను, సురేష్, కామేష్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

